JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజగిరి | ఆదివారం 24-08-2025
Medchal - Malkajgiri | Sunday 24-08-2025
jayabherinews
సంపుటి : 02 | సంచిక : 91 | పేజీలు : 8 | వెల : 5
Vol. 02 | Issue 91 | Pages : 8 | ₹: 5

టాలీవుడ్ సీనియర్ నటి శ్రియా శరన్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ బ్యూటీ టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటింది. సీనియర్ హీరోలు అందరి సరసన నటించి, తన నటనతో ఎంతో మంది మదిని తోచుకుంది ఈ బ్యూటీ. ఇక తర్వాత సెకండ్ హిన్నింగ్స్ స్టార్ట్ చేసినప్పటికీ ఈ బ్యూటీకి ఆశించిన స్థాయిలో అవకాశాలు రావడం లేదు. దీంతో చిన్న చిన్న సినిమాల్లో నటిస్తూ, వీలైనప్పుడల్లా వెకేషన్స్‌కు వెళ్తూ ఎంజాయ్ చేస్తుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ గోవా ట్రిప్‌లో ఉంది. చాలా సంతోషంగా తన కూతురు, భర్తతో కలిసి గోవాకి వెళ్లిన ఈ బ్యూటీ, అక్కడ ప్రకృతిలో సేద తీరుతూ ఎంజాయ్ చేస్తుంది. స్విమ్మింగ్ పూల్‌లో తన భర్త, పాపతో కలిసి ఆనందంగా గడిపారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ ఈ బ్యూటీ సోషల్ మీడియాలో షేర్ చేశారు.



# బతుకమ్మ పండుగకు
# ఇందిరమ్మ చీరలు



**తెలంగాణలో దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు శుభవార్త చెప్పేందుకు రెడీ అవుతోంది. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు కానుక ఇవ్వాలని భావిస్తోంది. దీనిలో భాగంగా రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను కానుకగా ఇవ్వనుంది. గతంలో బతుకమ్మ చీరల పేరుతో వీటిని పంపిణీ చేసేది. కానీ ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పేరుతో వీటిని అందిస్తోంది. త్వరలోనే వీటి పంపిణీని ప్రారంభించనున్నారు.**

**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 23**

దసరా అంటే తెలంగాణలో చాలా పెద్ద పండుగ. దసరా సందర్భంగా తెలంగాణలో ఎంతో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తుంటారు. మిగతా పండగల సంగతి ఎలా ఉన్నా సరే దసరాకు మాత్రం ప్రతి ఒక్కరు తమ కుటుంబంతో కలిసుండాలని కోరుకుంటారు. అందుకే ఉద్యోగ, ఉపాధి నిమిత్తం ఎక్కడెక్కడో ఉన్న వారు సైతం సొంత గ్రామాలకు చేరుకుంటారు. కుటుంబంతో కలిసి సంతోషంగా పండుగ చేసుకుంటారు. ఇక దసరా పెద్ద పండుగ కావడంతో ప్రభుత్వాలు కూడా పండుగ వేళ ప్రత్యేకంగా కానుకలు ఇస్తుంటాయి. ఈక్రమంలో తాజాగా బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలకు సర్కార్ మంచి బహుమతి అది కూడా రెండు ఇవ్వాలని భావిస్తోంది. ఆ వివరాలు..తెలంగాణలో దసరా పెద్ద పండుగ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రత్యేక కానుక ఇచ్చేందుకు రెడీ అవుతోంది. అదే ఇందిరమ్మ చీరలు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పేరుతో వీటిని పంపిణీ చేసేది. ఈసారి కాంగ్రెస్ గవర్నమెంట్ ఇందిరమ్మ చీరల పేరుతో మహిళలకు బతుకమ్మ కానుక ఇవ్వనుంది. దీనిలో భాగంగా ప్రభుత్వం మహిళా పొదుపు సంఘాలకు అందించే 'ఇందిరమ్మ' చీరల ఉత్పత్తిని వేగవంతం చేసింది. పొదుపు సంఘాల్లోని మహిళలకు ఒక్కొక్కరికి రెండు చీరలను ఉచితంగా పండుగ కానుకగా ఇచ్చేందుకు రేవంత్ సర్కార్ రెడీ అవుతోంది. ఇందుకోసం సిరిసిల్ల నేతన్నలకు సర్కార్ ఆర్డర్ ఇచ్చింది. మహిళలకు పంపిణీ చేయడం కోసం 65 లక్షల చీరల తయారీకి ఆదేశించింది. ఇందుకు గాను 2 విడతల్లో 9 కోట్ల మీటర్ల వస్త్రం అందించింది. సిరిసిల్ల పట్టణంలో నేత కార్మికులు అధికంగా ఉంటారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ.. వీరికి సంవత్సరం అంతా ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చింది. దీనిలో భాగంగా ఫిబ్రవరిలోనే 'ఇందిరా మహిళా శక్తి' స్కీమ్ లో భాగంగా చీరలు తయారు చేసేందుకు ఆర్డర్ ఇచ్చింది. ఇందుకోసం రూ.318 కోట్లు కేటాయించింది. కూలీ ఖరారు అనంతరం.. ఏప్రిల్ నుంచి

...మిగతాది 2 లో



# కవిత దారెటు

**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 23:**

కీయాలు ఒకే విధంగా ఉండవు. ఒకే విధంగా ఉంటే వాటిని రాజకీయాలు వారు. సరిగ్గా ఇదే సమయానికి ఏడాది క్రితం కల్వకుంట్ల కవిత, కల్వకుంట్ల తారకరామారావు ఒక మాటగా, ఒక గొంతుకగా ఉండేవారు. కల్వకుంట్ల కవితను ఢిల్లీలో జైల్లో నుంచి బయటకు తీసుకురావడానికి కల్వకుంట్ల తారకరామారావు విశ్వ ప్రయత్నాలు చేశారు. రోజుల తరబడి హస్తినలో తిష్ట వేశారు. చివరికి కల్వకుంట్ల కవితను బయటికి తీసుకొచ్చారు. జైలు నుంచి బయటికి రాగానే కవిత తన సోదరుడికి రాఖీ కట్టారు. తమ ఇద్దరి మధ్య అనుబంధాన్ని చాటుకున్నారు. ఏమైందో తెలియదు.. ఏం జరిగిందో తెలియదు.. ఇద్దరి మధ్య విభేదాలు పెరిగిపోయాయి. అవి ఊహించని స్థాయికి చేరుకున్నాయి. వాస్తవానికి ఇటువంటి మనస్పర్థలు గతంలో ఎన్నడు కూడా వారిద్దరి మధ్య రాలేదు. వచ్చే అవకాశాన్ని కూడా వారి తండ్రి కల్పించలేదు. కానీ ఇప్పుడు ఇద్దరి మధ్య ఆగాధం మరింత పెరిగిపోయింది. అది పూడ్చలేని స్థాయికి చేరుకుంది.కల్వకుంట్ల కవితకు ఒకప్పుడు గులాబీ పార్టీ అనుకూల మీడియా

...మిగతాది 2 లో



# చైనాకు మోడీ ప్రోగ్రామ్ ఫిక్స్

**జయభేరి, న్యూఢిల్లీ, ఆగస్టు 23 :**

ఆగస్టు 31న జరిగే షాంఘై సహకార సంస్థ (SCO) వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనాలో పర్యటించనున్నారు. ఈ పర్యటన ఇటీవలి కాలంలో, ముఖ్యంగా తూర్పు లడఖ్‌లో సరిహద్దు ఉద్రిక్తతల తరువాత, దెబ్బతిన్న భారతదేశంచైనా సంబంధాలలో ఒక కీలక మలుపుగా భావిస్తున్నారు. రెండు రోజుల జపాన్ పర్యటన తర్వాత ప్రధాని మోదీ ఆగస్టు 31 నుండి సెప్టెంబర్ 1 వరకు చైనా నగరమైన టియాంజిన్‌లో పర్యటిస్తారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటించింది.ఏడు సంవత్సరాల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ చైనాకు ఇది తొలి పర్యటన అవుతుంది. ప్రాంతీయ, ప్రపంచ గతిశీలత

...మిగతాది 2 లో

# ఉపరాష్ట్రపతి ఫైట్



**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 23:**

భారత రాజకీయ వేదికపై ఉపరాష్ట్రపతి ఎన్నికలు ఒక ఆసక్తికరమైన పోటీగా మారాయి. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఈ పదవికి సెప్టెంబర్ 9, 2025న జరగనున్న ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థిగా తమిళనాడుకు చెందిన పీసీ. రాధాకృష్ణన్, ఇండియా కూటమి అభ్యర్థిగా తెలంగాణకు

...మిగతాది 2 లో

# 'సూపర్ సిక్స్' గ్రాండ్ సక్సెస్

- **ప్రజల ఆలోచనా విధానం మారితే స్వర్ణాంధ్ర**

**జయభేరి, కాకినాడ, ఆగస్టు 23 ఛ**

ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దాలంటే ప్రజల ఆలోచనా విధానం మారాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో జరిగిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో ఆయన ప్రసంగించారు. ఏపీ రాజధాని అమరావతి మునిగిపోయిందని, వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని.. తమది విజనరీ పాలిటిక్స్ అయితే, వైసీపీది ప్రిజనరీ పాలిటిక్స్ అని ఎద్దేవా చేశారు 'వైసీపీ ప్రభుత్వం చెత్తపై



పన్ను విధించింది. ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చినా, దాన్ని తొలగించే చర్యలు మాత్రం తీసుకోలేదు. ప్రజల ఆరోగ్యం పట్ల గత పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చూపారు. కానీ మా ప్రభుత్వం అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలను చెత్త రహితంగా మార్చుతుంది. పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రిని త్వరలో నిర్మిస్తాం. ప్రతి పౌరుడు తమ ఇంటి పరిసరాలను

...మిగతాది 2 లో




# సచిన్ డాటర్.. తల ఎత్తుకొనేలా చేసింది

**జయభేరి, ముంబై, ఆగస్టు 23:**

సచిన్ కంటే ఎత్తుంటాడు. బౌలింగ్ కూడా వైవిధ్యంగా చేస్తాడు. అన్నీ ఉన్నప్పటికీ అల్లుడు నోట్లో శని అన్నట్టుగా.. సచిన్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ సక్సెస్ కాలేకపోతున్నాడు. ఐపీఎల్ లో బలవంతంగా ముంబై జట్టు అతడిని కొనసాగిస్తోంది. గత సీజన్లో అతడికి ఒక్క మ్యాచ్ లో కూడా ఆడే అవకాశం రాలేదు. అంతకుముందు సీజన్లో ఏదో ఒక మ్యాచ్లో ఆడించినప్పటికీ.. ప్రతి బంతికి అతి చేశాడు. గత ఏడాది జరిగిన మేగా వేలంలో అతడిని ముంబై జట్టు యాజమాన్యం కొనుగోలు చేయలేదు. దీంతో సచిన్ రంగంలోకి దిగి సిఫారసు చేయడంతో ఏదో నామమాత్ర ధరకు అర్జున్ టెండూల్కర్ ను ముంబై జట్టు యాజమాన్యం కొనుగోలు చేసింది. ఇటీవల

...మిగతాది 2 లో




7 లో

## ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటు

## యూరియా కొరతపై రాజకీయం చేయకుండా రైతులకు అందించే ప్రయత్నం చేయండి

2 లో



## ఈ పాపం ఎవరిది? పసిప్రాయం గాడి తప్పుతోంది..!?

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## బతుకమ్మ పండుగకు చీరలు

ఇందిరమ్మ చీరలు ఉత్పత్తిలో వేగం పెరిగింది. ఈ పథకం ద్వారా సుమారు 6 వేల మంది కార్మికులు నెలకు 20 వేల రూపాయల చొప్పున సంపాదించుకుంటూ ఉపాధి పొందుతున్నారు.ఇప్పటికే నేతన్నలు సుమారు 30 లక్షల చీరలు ఉత్పత్తి చేశారు. ఈ పనిని చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజా రామయ్యార్ పర్యవేక్షిస్తున్నారు. మంచి మన్నికైన బట్టతోనే ఈ చీరలను తయారు చేస్తున్నామని అధికారులు తెలిపారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో పంపిణీ చేసిన బతుకమ్మ చీరలను నాసిరకం పాలిస్టర్ క్లాత్‌తో ఉత్పత్తి చేశారనే ఆరోపణలు వచ్చాయి. వీటిని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం నాణ్యమైన చీరలను ఉత్పత్తి చేస్తోంది. ఒక్కో చీర ధర 800 రూపాయలు పలుకుతుందని అధికారులు అంటున్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులకు రెండు చీరలు పంపిణీ చేయనున్నారు.

## 'సూపర్ సిక్స్' గ్రాండ్ సక్సెస్

శుభ్రంగా ఉంచుకోవడం వారి బాధ్యతగా భావించాలి. అపరిశుభ్రతే అనారోగ్యానికి మూల కారణం. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో కల్లోలం సృష్టించినా, కూటమి ప్రభుత్వం మాత్రం సంక్షేమం అభివృద్ధి అనే లక్ష్యాలతో ముందుకు వెళ్తోంది. ప్రజల ఆదాయం పెరిగి ఆరోగ్యంగా, సంతోషంగా జీవించడం మా ఆశయం. చెత్తను కూడా ఆదాయవనరుగా మార్చే దిశగా ఆలోచిస్తున్నాం. ఈవేస్ట్‌ను రీసైక్లింగ్ కేంద్రాలకు పంపాలని చూస్తున్నాం. రాష్ట్రంలోని పేదల ఆరోగ్య రక్షణ కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నాం' అని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. 'రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంతో పాటు పేదరిక నిర్మూలన చాలా అవసరం. కానీ వైసీపీ మాత్రం అభివృద్ధి చేయకుండా అడ్డంకులు సృష్టిస్తోంది. తమ వైసీపీ కార్యకర్తల ప్రాణం పోయినా పార్టీ నేతలే పట్టించుకోరు. మార్ఫింగ్ ఫొటోలతో తప్పుడు ప్రచారం చేశారు.వర్షాలు కురిస్తే అమరావతి మునిగిపోయిందని ప్రచారం చేయడంతో పాటు నిధులు ఇవ్వొద్దని కేంద్రానికి లేఖలు రాశారు. కానీ మేము అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతాం. అమరావతితో పాటు విశాఖపట్నం, తిరుపతిని మహానగరాలుగా అభివృద్ధి చేస్తాం. పెట్టుబడిదారులకు ఎల్లప్పుడూ స్వాగతం పలుకుతాం. వైసీపీ హయాంలో అవయవలోపాలు లేకున్న వ్యక్తులకు సైతం దివ్యాంగుల పింఛన్లు ఇచ్చారు. అర్హులకు మాత్రమే పింఛన్లు అందాలి. వారి విషయంలో రాజకీయాలు తగదు. రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీసేలా వారు చేసే విషప్రచారం సరికాదు. మన రాజకీయాలు విజన్ తో ఉంటాయి, వారి రాజకీయాలు మాత్రం క్రిమినల్ మైండ్‌సెట్‌తో ఉంటాయని" చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**'సూపర్ సిక్స్' గ్రాండ్ సక్సెస్**

"సంపదను పెంచడం, ప్రజల ఆదాయాన్ని పెంచడం ఎలాగో మాకు తెలుసు. అప్పుల మీద ఆధారపడి చేసే సంక్షేమం నిలకడగా ఉండదు. ఒకప్పుడు 'సూపర్ సిక్స్ సాధ్యం కాదు అని వైసీపీ ప్రచారం చేసింది. అన్నదాత సుఖీభవ ద్వారా రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బు జమ అవుతోంది. రాష్ట్రంలో 40 వేల హెయిర్ కటింగ్ షాపులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం, దాంతో మహిళలు ఎంతో సంతోషంగా ఉన్నారు. ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. పీ4 పథకం ద్వారా ఇప్పుడు పేదలను ఆదుకుంటున్నాం. కేంద్ర ప్రభుత్వం కూడా పేదలపై పన్నుల భారాన్ని తగ్గించేందుకు ఆలోచిస్తోంది. దీపావళి నుంచి జీఎస్టీ స్లాబ్స్ ద్వారా ప్రయోజనం కలగనుంది" అని చంద్రబాబు వివరించారు.

## చైనాకు మోడీ ప్రోగ్రామ్ ఫిక్స్

అభివృద్ధి చెందుతున్న సందర్భంలో ఈ పర్యటన ప్రాముఖ్యతను సంతరించుకుంది. భారతదేశం అమెరికా నుండి వాణిజ్య ఒత్తిడిని ఎదుర్కొంటున్న సమయంలో ప్రధాని మోదీ పర్యటన జరుగుతోంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముఖ్యంగా అనేక భారతీయ వస్తువులపై సుంకాలను రెట్టింపు చేసి, వాటిని 50 శాతానికి పెంచారు.ఈ సవాళ్ల మధ్య, భారతదేశం వివిధ దేశాలతో కొత్త ఒప్పందాలను అనుసరించడం ద్వారా తన వాణిజ్య సంబంధాలను వైవిధ్యపరచడానికి చురుకుగా కృషి చేస్తోంది. SCO శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనడం ఈ ప్రాంతంలో భారతదేశం దౌత్యపరమైన చేరిక, ఆర్థిక వ్యూహాన్ని మరింత ముందుకు తీసుకెళ్లగలదని భావిస్తున్నారు న్యూఢిల్లీలో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యితో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఈ సమావేశం గురించి వివరాలను పంచుకుంటూ, భారతదేశం చైనా రెండూ తమ దౌత్య సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి స్థిరమైన పురోగతి సాధిస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. "విదేశాంగ మంత్రి వాంగ్ యిని కలవడం ఆనందంగా ఉంది. గత సంవత్సరం కజాన్‌లో అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశం నుండి, భారతదేశం చైనా సంబంధాలు ఒకరి ఆసక్తులు, సున్నితత్వాలను గౌరవించడం ద్వారా స్థిరమైన పురోగతిని సాధించాయి. SCO శిఖరాగ్ర సమావేశం సందర్భంగా టియాంజిన్‌లో మా తదుపరి సమావేశం కోసం నేను ఎదురు చూస్తున్నాను.

## ఉపరాష్ట్రపతి ఫైట్

చెందిన సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి బీ. సుదర్శన్‌రెడ్డి బరిలో నిలిచారు. ఈ ఎన్నికలు కేవలం రాజకీయ పోటీగానే కాక, తెలుగు-తమిళ ప్రాంతీయ గుర్తింపుల సమ్మేళనంగా మారాయి. తెలంగాణలో బీజేపీకి 10 ఎంపీలు, కాంగ్రెస్‌కు 8 ఎంపీలు ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి 21 ఎంపీలు ఉన్నారు. దీని ప్రకారం, తెలుగు రాష్ట్రాల నుంచి ఎన్డీఏ అభ్యర్థి పీసీ రాధాకృష్ణన్‌కు 31 ఓట్లు దాదాపు ఖాయం. అదనంగా, వైఎస్సార్‌సీపీ (11 ఎంపీలు) ఎన్డీఏకు మద్దతు ఇవ్వనుందని సమాచారం, దీంతో ఎన్డీఏకు తెలుగు రాష్ట్రాల నుంచి 42 ఓట్లు రావొచ్చు. బీఆర్ఎస్ (3 ఎంపీలు) ఇంకా తమ మద్దతును ప్రకటించలేదు, కానీ వారి నిర్ణయం కూడా ఎన్డీఏకు అనుకూలంగా మారే అవకాశం ఉంది. మరోవైపు, తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమికి బలమైన పట్టు ఉంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో డీఎంకే నేతృత్వంలోని ఇండియా కూటమి తమిళనాడులోని 39 స్థానాలను సాధించింది. దీంతో, తమిళనాడు ఎంపీలు ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వనున్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఇద్దరు అభ్యర్థులూ తమ రంగాల్లో ఉద్దండులు. ఎన్డీఏ అభ్యర్థి పీసీ రాధాకృష్ణన్ తమిళనాడు రాజకీయాల్లో బీజేపీకి ప్రముఖ ముఖం. ఆర్ఎస్ఎస్ నేపథ్యం కలిగిన రాధాకృష్ణన్, కోయంబత్తూర్ నుంచి రెండుసార్లు ఎంపీగా గెలిచారు. బీజేపీ బలహీనంగా ఉన్న తమిళనాడులో పార్టీ స్థానాన్ని బలోపేతం చేయడానికి 19 వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసిన ఘనత ఆయన సొంతం. 1998లో కోయంబత్తూర్‌లో జరిగిన బాంబు దాడిలో 80 మందికి పైగా మరణించగా, రాధాకృష్ణన్, అప్పటి బీజేపీ నేత అద్వానీ తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్న ఆయన, రాజకీయ అనుభవం, సామాజిక సేవలో తనదైన ముద్ర వేశారు.ఇండియా కూటమి అభ్యర్థి బిసుదర్శన్ రెడ్డి తెలంగాణకు చెందిన ప్రముఖ న్యాయమూర్తి. రాజకీయ పార్టీలతో సంబంధం లేని నిష్పాక్షిక వ్యక్తిగా గుర్తింపు పొందిన ఆయన, తెలంగాణలో బీసీ కులగణన కమిటీకి నేతృత్వం వహిస్తున్నారు. ఆయన న్యాయమూర్తి నేపథ్యం, నిష్పాక్షికత ఈ ఎన్నికల్లో ఇండియా కూటమికి కొంత బలాన్ని ఇస్తోంది.ఈ ఎన్నికల్లో తెలుగు రాష్ట్రాల ఎంపీలు తమిళ అభ్యర్థికి, తమిళనాడు ఎంపీలు తెలుగు అభ్యర్థికి మద్దతు ఇవ్వడం రాజకీయ వ్యూహాలకు సంబంధించిన లెక్కలే కాక, ప్రాంతీయ రాజకీయ డైనమిక్స్‌ను కూడా ప్రతిబింబిస్తుంది. తెలుగు రాష్ట్రాల్లో ఎన్డీఏ బలం ఎక్కువగా ఉండటం, వైఎస్సార్‌సీపీ మద్దతు అవకాశం ఉండటంతో పీసీ.రాధాకృష్ణన్‌కు ఈ ప్రాంతం నుంచి గణనీయమైన ఓట్లు రానున్నాయి. ఇక తమిళనాడులో డీఎంకే నేతృత్వంలోని ఇండియా కూటమి ఆధిపత్యం కారణంగా సుదర్శన్ రెడ్డికి బలమైన మద్దతు లభించనుంది.ఎన్డీఏ, ఇండియా కూటమి మధ్య ఓట్ల లెక్కలు ఈ ఎన్నికల ఫలితాన్ని నిర్ణయిస్తాయి.


## కవిత దారెటు

విపరీతమైన ప్రాధాన్యమిచ్చేది. ఆమెతో తండ్రి కూడా మాట్లాడటం లేదని తెలుస్తోంది. మరోవైపు గులాబీ మీడియా కూడా కవిత వార్తలకు ప్రయారిటీ ఇవ్వడం లేదు. ఇటీవల కవిత మీద ఓ నాయకుడు చేసిన అనుచిత వ్యాఖ్యలపై గులాబీ పార్టీ నాయకులు స్పందించలేదు. ప్రసారం చేయలేదు.కవిత ప్రస్తుతం రాజకీయంగా ఇబ్బందికరమైన వాతావరణాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆమె కంటూ సొంత మీడియా ఉండాలని.. ఆమె వాదనను, ఆమె వార్తలను సమాజానికి చేరవేయాలంటే ఒక వ్యవస్థ ఉండాలని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.." గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు బలమైన సోషల్ మీడియాను ఏర్పాటు చేసుకున్నారు. మీడియా పరంగా కూడా ఆయనకు సపోర్ట్ ఉంది. ఆయన రాజకీయంగా ఎదగడానికి ఎంతో కొంత స్కోప్ ఉంది. అలాంటప్పుడు కవిత కూడా అటువంటి సోషల్ మీడియాను, మీడియాను ఏర్పరచుకోవాలి. అప్పుడే ఆమె కంటూ ప్రజల్లో మరింత గుర్తింపు లభిస్తుంది. ఇలానే ఆమె గనుక తన శైలి కొనసాగిస్తే ఇబ్బంది పడకతప్పదు.

# ఈ పాపం ఎవరిది?

# పసిప్రాయం గాడి తప్పుతోంది..!?

> నరహంతకులుగా మారుతున్న పసి మొగ్గలు... పాఠశాలలో విధిగా భారత రాజ్యాంగాన్ని బోధించాలి.
> విధులు బాధ్యతలు హక్కులు నేరానికి శిక్షలు ఇలా ప్రతివారం నేర్చుకున్న అంశాలపై వ్యక్తిత్వ వికాస పోటీలను ఏర్పాటు చేయాలి.
> పిల్లలు చదువుతో పాటు ఆధ్యాత్మికతతో పాటు కచ్చితంగా భారత రాజ్యాంగం యొక్క ఆవశ్యకత, విజ్ఞానం విశ్లేషణ, బోధన కచ్చితంగా పిల్లలకు అవసరం.




✍ జయభేరి, హైదరాబాద్ :

ఆధ్యాత్మికతలో కూడా ఆ దేవుడు అలా నరికాడు ఈ దేవుడు ఇలా చంపాడు అన్నది కూడా పసిపిల్లలు చిన్నతనంలోనే పసిగడుతున్నారు. నేరాలు పెరగడానికి సెల్ఫోన్ వాడకం ద్వారానే పెరుగుతుందని కొందరి అభిప్రాయం.. పిల్లలకు పాఠశాల నుంచే విద్యతోపాటు సామాజిక అంశాలు నేర్పాలని సామాజిక విశ్లేషకుల అభిప్రాయాలు.. తెలంగాణ రాష్ట్రంలో యువత ఒకవైపు మత్తు పానీయాలకు అలవాటు పడి జీవితాన్ని చిత్తు చేసుకుంటున్న నేపథ్యం ఒకవైపు ఉంటే ఇంకోవైపు పసిపిల్లలు తెలిసి తెలియక టీవీల ప్రభావం సెల్ ఫోన్ ప్రభావం దేని వల్లనో కానీ, హంతకులుగా నరహంతకులుగా రాక్షసంగా తయారవుతున్నారు.

తాజాగా సహస్ర మర్డర్ కేసును చూసిన తర్వాత తెలంగాణ ఉలిక్కిపడింది. అమ్మాయిని చంపడమే లక్ష్యంగా పెట్టుకోలేదు ఆ యువకుడు.. కేవలం దోపిడీ చేసుకుని తొందరగా తప్పించుకోవాలని అనుకున్నాడు. ప్లాన్ ఏ ప్లాన్ బి అని ఒక లెటర్ కూడా రాసుకున్నాడు. ప్లాన్ ఏ ప్రకారంగా ఫస్ట్ ఇంట్లోకి వెళ్లి గ్యాస్ లీక్ చేసి సొమ్మును కాల్చేసుకొని వస్తున్న సమయంలో సహస్ర అతనికంట పడింది. వెంటనే సహస్ర అందరికి చెప్పేస్తుందని అతడు తనతో తెచ్చుకున్న కత్తి ప్లాన్ బి ని వెంటనే అమలు చేశాడు.

ఇంకేముంది మెడపై కొన్ని ఘాట్లు చనిపోయిందా లేదా అని నిర్ధారించుకోవడానికి కడుపులో మరికొన్ని కత్తిపోట్లు... మొత్తానికి సహస్ర చిన్నతనంలోనే నూరేళ్ల ఆవేశన పోసుకొని నరహంతకుని చేతిలో బలైపోయింది... పిల్లలు ఇలాంటి క్రూరమైన ఆలోచనలు ఎలా వస్తాయని ఆలోచిస్తే.. ముఖ్యంగా కుటుంబంలోని తల్లిదండ్రులు పిల్లల మంచి చెడులను అలవాట్లను గమనించకపోవడం ఒక తప్పు అనిపిస్తే.. ఇంకొక పెద్ద తప్పు పాఠశాల వాతావరణంలో విద్యార్థులను ఉపాధ్యాయులు సరిగ్గా పట్టించుకోకపోవడం ఎందుకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి... మొదట విశ్లేషించుకుంటే కుటుంబంలో ప్రతి ఒక్కరికి ఇవ్వాళ సెల్ఫోన్ చాలా ముఖ్యంగా మారిపోయింది.చదువుకోవాలన్న విజ్ఞానం పెంచుకోవాలన్నా కచ్చితంగా సెల్ ఫోన్ ఆండ్రాయిడ్ వాడకం ప్రతి ఇంట్లో ఎక్కువైపోయింది. కొంతమంది పిల్లలు అన్నం తినకుండా మారం చేస్తే తల్లిదండ్రులు బొమ్మలు లేదా పాటలు



✍ కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్ (జయభేరి),
తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఎడిటోరియల్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత, కవి, గాయకుడు, రచయిత, సామాజిక ఉద్యమకారులు

> పిల్లల మానసిక వికాసానికి తల్లిదండ్రుల సంభాషణలే మంచి చెడ్డలే ధర్మసందేహాలే ప్రధాన భూమికను పోషిస్తాయి.. ఇక మరొక అంశం పాఠశాల వాతావరణంలో ఉపాధ్యాయులు 23,000 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో కచ్చితంగా ఒక సైక్రియాటిస్టును ఉండేలా ఏర్పాటు చేసుకుంటే మంచిదని విశ్లేషకులు అభిప్రాయం.

పెట్టి అన్నం తినిపించేస్తారు. మరి కొంతమంది పిల్లలు అందులో ఆట ఆడేలా ప్రేరేపిస్తూ ఆట ఆడుకుంటూ అన్నం తింటారు.

తల్లిదండ్రులు చేసేదేం లేక పిల్లల కడుపు నింపడం కోసం అలా చేయడం తప్పు లేదని అనుకుంటారు కానీ అక్కడనే పెద్ద తప్పు పిల్లవాడు జీవితం యూటర్న్ తీసుకుందని అనుకోరు. నిజానికి కొంతమంది పిల్లలు సెల్ఫోన్లో బాగా హర్రర్ కు సంబంధించిన ఓటీటి సినిమాలు ఎక్కువగా చూడడం. దీనివలన ఒక హత్య చేయాలన్న ఒక బ్యాంకు దోపిడీ చేయాలన్న ఎలా చేయాలో సినిమాల ద్వారా ఉపాయాలను పసిగట్టి మరీ రాసుకొని సహస్రను కిరాతకంగా చంపేశాడు అంటే పసిపిల్లల్లో ఎంత క్రూరమైన ఆలోచన విధానం పురుడు పోసుకుందో మనం అర్థం చేసుకోవచ్చు. నవీన ఆధునిక సమాజంలో యాంత్రిక జీవన విధానం అలవాటైపోయిన నేపథ్యంలో పసిపిల్లలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వారి అలవాట్లను వారి ప్రవర్తనను కచ్చితంగా గమనిస్తూ ఉండాలి. పిల్లల వ్యక్తిత్వంలో మాటల్లో నడవడికల్లో మార్పు వచ్చినప్పుడు వెంటనే వారిని కొట్టకుండా వారితో ఎక్కువ సమయాన్ని గడిపేలా సంభాషణ జరిగేలా చూసుకోవాలి. అలాగే పిల్లలకు వారంలో ఒక రోజును వారితో కలిసి విహార యాత్రలకు తీసుకెళ్లి వారిలో ఉన్న ఆలోచనలను తల్లిదండ్రులకు చెప్పుకునే విధంగా కుటుంబంలో వాతావరణాన్ని సృష్టించగలగాలి. పిల్లల మానసిక వికాసానికి తల్లిదండ్రుల సంభాషణలే మంచి చెడ్డలే ధర్మసందేహాలే ప్రధాన భూమికను పోషిస్తాయి.. ఇక మరొక అంశం పాఠశాల వాతావరణంలో ఉపాధ్యాయులు 23,000 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో కచ్చితంగా ఒక సైక్రియాటిస్టును ఉండేలా ఏర్పాటు చేసుకుంటే మంచిదని విశ్లేషకులు అభిప్రాయం. అలాగే స్కూల్ ఆవరణలో కచ్చితంగా పిల్లలకి రాజ్యాంగ పీఠికలోని హక్కులను విధులను నేరానికి సంబంధించిన శిక్షలను కచ్చితంగా పాఠ్యాంశంలో చేర్పించి వారికి అలవాటు చేస్తే కచ్చితంగా ఒక నేరం చేయాలంటే ఐపిసి సెక్షన్ ప్రకారంగా ఏ శిక్ష పడుతుందో అని ముందుగానే తెలుస్తుంది కాబట్టి ఆ తప్పును చేయకుండా జాగ్రత్త పడతారు. ఇలా రెండు భాగాలుగా విభజిస్తే మూడవ భాగంలో పిల్లల స్నేహితులు వారి అలవాట్లు వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ మన పిల్లలను మనం ఇంట్లోనే సరి చేసుకునే ఆలోచనలకు పదును పెట్టాలి. భారత భవిష్యత్తు యువతరానిదే అన్న నానుడి ఒకప్పుడు ఉంటే కానీ ఇప్పుడు పెను నొప్పిగా తయారవుతున్న నేపథ్యంలో సమాజం లోని తల్లిదండ్రులందరూ తమ తమ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడానికి సంపాదన ఒక్కటే ముఖ్యం కాదు వారితో సంభాషణ కూడా చాలా ముఖ్యం... పిల్లల్లో విద్యాబుద్ధులతో పాటు ఆధ్యాత్మిక బోధన అలాగే భారత రాజ్యాంగం యొక్క అవగాహన కూడా కచ్చితంగా కల్పించాలి. ప్రతివారం రాజ్యాంగానికి సంబంధించి నేర్చుకున్న అంశాలపై వ్యక్తిత్వ వికాస పోటీలను ఏర్పాటు చేయాలి. ఇలా చేయడం ద్వారా భారతదేశం యొక్క సార్వభౌమాధికారాన్ని తెలుసుకుంటారు భారతదేశ పౌరునిగా తమ విధులను విధానాలను తెలుసుకొని సక్రమమైన దారిలో నడవడానికి అవకాశం ఉంటుంది.

## సచిన్ డాటర్..
## తల ఎత్తుకొనేలా చేసింది

అర్జున్ నిశ్చితార్థం చేసుకున్నాడు.. అతని కెరియర్ కూడా అంత గొప్పగా లేదు. దేశవాళి టోర్నీలలో కూడా అతడు మేరుగా రాణించలేకపోతున్నాడు సచిన్ కుమారుడి కెరియర్ అంత గొప్పగా లేకపోయినప్పటికీ.. అతడి కుమార్తె మాత్రం తనకు నచ్చిన రంగంలో రాణిస్తున్నది. తన తండ్రి లెగసీని కాపాడుతున్నది. ఇదే విషయాన్ని సచిన్ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు. "ఇది గొప్ప విషయం. నా కుమార్తె సారా ఇటుకాఇటుక పేర్చుకుంటూ ఇక్కడ దాకా వచ్చింది. ఇదంతా కూడా ఆమె స్వీయ కృషి. అందువల్లే ఈ స్థాయికి ఎదిగింది. ఆమె మరింత ఎత్తుకు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని" సచిన్ వ్యాఖ్యానించాడు. సచిన్ కూతురు సారా ముంబైలోని ఆందేరీ ప్రాంతంలో "పైలెట్స్" అనే పేరుతో వెల్నెస్ స్టూడియో, స్మూతీ బార్ ను ప్రారంభించింది. "పైలెట్స్" అనేది దుబాయ్ కి చెందిన ప్రసిద్ధ ఫిట్నెస్ స్టూడియో. ప్రపంచ వ్యాప్తంగా ఈ సంస్థకు ఇది నాల్గవ శాఖ. ఇది ఫిట్నెస్, పోషకాహారం, ఆరోగ్య మెలకువలు వంటి వాటిపై అవగాహన కల్పిస్తుంది. పైలెట్స్ స్టూడియోలో అధునాతనమైన ఫిట్నెస్ స్టూడియో ఉంటుంది.. క్లినికల్ న్యూట్రిషన్ లో కీలకపాత్ర పోషిస్తుంది. "బరువు ఎక్కువగా ఉన్నవారు.. పోషకాల లోపం వల్ల బాధపడుతున్న వారు.. ఇతర సమస్యలు ఎదుర్కొంటున్న వారు పైలెట్స్ స్టూడియోలో జాయిన్ అవ్వచ్చు. గతంలో జాయిన్ అయినవారు అద్భుతమైన ఫలితాలను చవిచూశారు. బాలీవుడ్ ప్రముఖులు.. ఇతర ఇతర వ్యక్తులు తమ అధిక బరువును తగ్గించుకున్నారు. శరీరాన్ని నాజుకుగా మార్చుకున్నారు. వర్కౌట్ మాత్రమే కాదు డైట్ వంటి వాటిల్లో కూడా ఈ స్టూడియో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. శరీరంలో పోషకాల సమతుల్యాన్ని పాటించేలా చేస్తుంది. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం మాత్రమే కాదు.. బరువు తగ్గించుకోవడంలో ఈ స్టూడియో తోడ్పడుతుంది. ఇక్కడ అన్ని రకాల నిపుణులు ఉన్నారు.. అందువల్ల ఇందులో చేరిన వారు అద్భుతంగా తమ జీవన కాలాన్ని సాగించుకోవచ్చని" సారా పేర్కొంది.సారా టెండూల్కర్ కు పైలెట్స్ స్టూడియోతో లండన్లో మొదటి పరిచయం ఏర్పడింది. ఎందుకంటే సారా తన విద్యాభ్యాసాన్ని లండన్ లో కొనసాగించింది. అప్పుడే ఆమెకు పైలెట్స్ స్టూడియో పరిచయమైంది. ఆ తర్వాత అందులో ఆమె చేరింది. తన శరీరాన్ని పూర్తిగా మార్చుకుంది. అప్పటినుంచి పైలెట్స్ స్టూడియోను ఇండియాలో ఏర్పాటు చేయాలనేది తన కలగా పెట్టుకుంది సారా. ఆ తర్వాత నెమ్మది నెమ్మదిగా స్టూడియోను ఏర్పాటు చేసుకుంది. అందులో కేఫ్, స్మూతీ బార్ కూడా ఏర్పాటు చేసుకుంది.

## యూరియా కొరతపై రాజకీయం చేయకుండా
## రైతులకు అందించే ప్రయత్నం చేయండి

- డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సమస్యలన్నింటిని రెండు నెలల్లో పరిష్కరించాలి
- తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో బిజెపి ఎంపీల సహకారం ఎప్పటికీ ఉంటుంది
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో భేటీ అయి మల్కాజ్గిరి ఎంపి ఈటల రాజేందర్

✍ జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 23 :

తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో భారతీయ జనతా పార్టీ ఎంపీల సహకారం ఎప్పటికీ ఉంటుందని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తెలిపారు.ఈమేరకు శనివారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో భేటీ అయి మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. పలు వినతి పత్రాలు మంత్రికి అందజేశారు.అనంతరం ఈటెల మీడియాతో మాట్లాడుతూ యూరియా కొరతపై రాజకీయం చేయకుండా రైతులకు అందించే ప్రయత్నం చేయండి. బాధ్యతగా వ్యవహరించండని చూసించారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సమస్యలన్నింటిని రెండు నెలల్లో పరిష్కరించాలని డిమాండ్ చేసారు.డబుల్ బెడ్ రూమ్ ఇల్లు విసిరి వేసినట్టు ఎక్కడో దూరంగా ఉన్నాయి. కేటాయింపులు సరిగా జరగలేదు.కరెంటు సౌకర్యం, రోడ్ల సౌకర్యం, డ్రైనేజీలు, లిఫ్ట్ సరిగా లేవు. ఈ సమస్యలు పరిష్కారం కాకుండా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాస ఉండటం కష్టంగా ఉంది. రెండు నెలల్లో పరిష్కారం చూపించాలని కోరడం జరిగింది.ఎవరికైతే కేటాయించారో వారిని మాత్రమే ఉండేలా చూడాలి. కొత్తగా ఇల్లు కేటాయింపులో స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు తీసుకోలేదు. నిజంగా పేదరికంలో ఉండి భూమి ఉండి ఇల్లు లేని వాళ్ళకి ఇల్లు ఇవ్వాలి. కొన్ని చోట్ల ఇవ్వలేదు ఆ లిస్ట్ను కూడా ఈరోజు మంత్రి గారికి ఇచ్చాను. ఇల్లు లేని వారికి పేదవారికి మాత్రమే ఇల్లు ఇవ్వాలి తప్ప పైరవీలకు చోటివ్వవద్దని కోరాను. పారదర్శకత పాటించాలని కోరామని తెలిపారు..బస్తీలలో నివసించే వారికి అక్కడే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కట్టిస్తే వారికి జీవనోపాధి సమస్య ఉండదు. కూరగాయలు, పండ్లు అమ్ముకునేవారు, ఇళ్లల్లో పనిచేసే బ్రతికే వారికి అక్కడే ఇల్లు కట్టిస్తే లైవ్లీహుడ్ దెబ్బతినకుండా ఉంటుందనీ కోరాను, దీనికి మంత్రిగారు సుముకత వ్యక్తం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లో కట్టిన ఇళ్లను కేటాయించకపోవడం వల్ల దర్వాజాలు కిటికీలు పీక్కుని పోతున్నారు.. కావాల్సిన మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించి పేదవారికి ఇళ్లను కేటాయించాలని కోరాను. సిమెంట్ ధర, ఇనుము ధర, ఇసుక ధర, మేస్త్రీల ధర పెరిగింది ఐదు లక్షల రూపాయల్లో ఇల్లు కట్టడం సాధ్యం కాదు. కొన్ని నిబంధనలు సడలించి ఇల్లు కట్టుకునే వారికి సాయం అందించాలి. జవహర్ నగర్ భూములకు ప్రభుత్వానికి సంబంధం లేదు. అవి ఆర్మీ భూములు. డంపు యార్డ్ వాసన పక్కన భూములు కొనుక్కొని ఇల్లు కట్టుకునే వారు అందరూ పేదవారే, కానీ రెండు మూడు లక్షల రూపాయల లంచం ఇస్తే తప్ప ఇల్లు కట్టుకునే పరిస్థితి లేదు. రెవెన్యూ అధికారులు, బ్రోకర్లు కలిసి ఇబ్బందులు పెడుతున్నారు. ఇల్లు కూలగొట్టిస్తున్నారు. దీని మీద సమగ్రమైన విచారణ జరిపించాలని పేదవాళ్లు కట్టుకునే ఇళ్లకు ఇబ్బంది పెట్టొద్దని మంత్రి దృష్టికి తీసుకు వచ్చాము. మల్కాజిగిరి జిల్లా DRC మీటింగ్ సంవత్సరంనర అయినా జరగలేదు వెంటనే నిర్వహించాలని శ్రీధర్ బాబు గారిని కోరుతున్నామన్నారు. నాలుగు లక్షల మెజారిటీతో నన్ను గెలిపించారు కాబట్టి బాధ్యతగా వారికోసం కష్టపడుతున్నాను. ప్రభుత్వం ఏదున్న ప్రజల సమస్యలను తీర్చాలి. ప్రజా సమస్యల పరిష్కారం జరిగే వరకు నా ప్రయత్నం కొనసాగుతుంది. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టే నిర్వహణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తప్ప కేంద్ర ప్రభుత్వాన్ని కాదు. వారు ఇన్ని ఇల్లు అని కేటాయిస్తారు తప్ప.. నిబంధనలు చూసుకోవాల్సింది రాష్ట్రమే. ఒకవేళ కఠిన నిబంధనలు ఉంటే రిలాక్స్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కూడా విజ్ఞప్తి చేస్తాము. ఎక్కువ ఇల్లు రాష్ట్రానికి రావాలనేది మా ఎంపీల కోరిక ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో భారతీయ జనతా పార్టీ ఎంపీల సహకారం ఎప్పటికీ ఉంటుంది.నేషన్ హైవేలు, రైల్వే పనుల కోసం మేమే కేంద్రమంత్రులను కలిసి వినతిపత్రాలు అందిస్తున్నాము.

**యూరియా కొరత :**

రాష్ట్ర ప్రభుత్వాలు అవసరాల మేరకు ఇండెంట్ పెట్టుకొని స్టాక్ తెప్పించి ముందుగానే నిల్వ ఏర్పాటు చేసుకుంటారు.తెలంగాణలో ఎక్కడ ప్లాన్ కొరవడిందో తెలవదు. బాధ్యతగా వ్యవహరించాలి తప్ప కేంద్రం మీద నెపం నెట్టవద్దు.రాజకీయాల కంటే కూడా రైతులకు ఎలా యూరియా అందించాలి అనే ఆలోచన చేయాలి. వేరే వారి మీద నెట్టడం మంచిది కాదు. రాష్ట్రాల అభివృద్ధిలోనే దేశ అభివృద్ధి ముడిపడి ఉంది అనేది మన ప్రధాని నరేంద్ర మోడీ, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతము. రైతుబంధు, నేషనల్ హైవేలు, ఫ్లైఓవర్లు ఇతర రాష్ట్రాలతో పాటుగా మనకు కూడా వస్తున్నాయి. మాది సంకుచితంగా వ్యవహరించే ప్రభుత్వం కాదు. వైస్ ప్రెసిడెంట్ కు ఓటు వేయమని ముఖ్యమంత్రి అందరినీ కోరడం చేయడం సహజం. కానీ నేను భారతీయ జనతా పార్టీ ఎంపీని అని అన్నారు.

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటు




- సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఘనంగా సురవరంకు నివాళులు
- విఎస్. బోస్, సీపీఐ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

**జయభేరి, ఉప్పల్ :**

సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటేరియన్ సురవరం సుధాకరరెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్. బోస్ అన్నారు. సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లోని సీపీఐ కార్యాలయం నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ వద్ద సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్. బోస్. మాట్లాడుతూ సురవరం ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారన్నారు. సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలు ముగిసిన కొద్ది నిమిషాలకే తమ ఆత్మీయ నేత సురవరం మరణించిన వార్త తెలియడంతో సిపిఐ నాయకులు, పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారన్నారు. సురవరం సుధాకర్‌రెడ్డి 1942, మార్చి 25న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాన్‌రేవ్‌పల్లిలో జన్మించారు. ఆయన తండ్రి వెంకట్‌రామ్‌రెడ్డి.

తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డి స్వయాన సుధాకర్‌రెడ్డికి పెదనాన్న అవుతారన్నారు. ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా, అనంతరం కాలంలో ఎస్ఎఫ్, వైఎఫ్ జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీలో ఉంటూ దేశవ్యాప్త విద్యార్థి, యువజన ఉద్యమాల వ్యాప్తికి విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన నేతృత్వంలో పని చేసిన అనేక మంది విద్యార్థి, యువజన నాయకులు తరువాత కాలంలో వివిధ రాష్ట్రాల్లో రాజకీయ నాయకులుగా ఎదిగారన్నారు.సురవరం సుధాకరరెడ్డి చక్కని వాగ్ధాటి, విషయ స్పష్టత కలిగిన వక్త. ఒకతరం విద్యార్థి, యువజనులకు ఆయనో ఆకర్షణ. గుర్తింపు పొందిన పార్లమెంటేరియన్ గా కీర్తి గడించారన్నారు. 2008 నుండి సిపిఐ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా పనిచేసిన తదుపరి 2012లో పాట్నాలో పార్టీ 21వ మహాసభలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. పుదుచ్చేరి (2015), కొల్లాం(2018) మహాసభలో తిరిగి ఎన్నుకోబడిన సుధాకరరెడ్డి 2019 జులై 24న పార్టీ జాతీయ సమితి సమావేశంలో ఆరోగ్య కారణాలతో రిలీవ్ అయ్యారన్నారు. సురవరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సీపీఐ పార్టీ తరపున తెలియజేస్తున్నామన్నారు.

ఈ నివాళి కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జీ.దామోదర్ రెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్, సీపీఐ నియోజకవర్గ సభ్యులు జీ. లక్ష్మీ నారాయణ, మిరియాల సాయిలు, శ్రీనివాస్, స్వామిదాస్, రాజు, బంగారయ్య, యాకూబ్, ఐలయ్య, పాపయ్య, నాగేష్, దాసు, రామారావు,నదీమ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## వినాయక చవితి నీ అందరూ ప్రశాంతంగా జరుపుకోవాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, కాప్రా :**

జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ డిప్యూటీ కమీష్నర్ జగన్ అధ్యక్షతన గణేష్ నిమర్జనోత్సవ కార్యక్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తలెత్తబోయే సమస్యలు మరియూ చేయవలసిన ఏర్పాట్ల విషయమై జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ బిల్డింగ్లో జిహెచ్ఎంసి, లా అండ్ ఆర్డర్ పోలీస్, ట్రాఫిక్ పోలీస్, ఆర్,అండ్, బి, ఆరోగ్య శాఖ, TGSPDCL సభ్యులతో గణేష్ ఉత్సవ కమిటీ మరియు వివిధ కాలనీల అసోసియేషన్ వారిచే సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సలహాలు సూచనలు స్వీకరించి సమస్యలకు పరిష్కరించవలసిన వివిధ శాఖల అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు, సమావేశంలో పాల్గొన్న భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ఇతర సభ్యులు, 14 రోజులు జరిగే గణేష్ నిమర్జన కార్యక్రమం కాప్రా చెరువు చర్లపల్లి చెరువు ప్రాంతాల్లో నిమర్జనం ఏర్పాట్లు, హైటెన్షన్ రోడ్లలో గుంతలు లేకుండా పూడ్చడం, పనులు త్వరగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవలసిందిగా అందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని తెలియజేశారు, ఏఎస్ రావు నగర్ కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి, మీర్పేట్ కార్పొరేటర్ ప్రభుదాస్, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీదేవి, వివిధ శాఖల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## డివిజన్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**జయభేరి, కాప్రా :**

డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో కలిసి డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని సుబ్రమణ్య నగర్ లో 64 లక్షల రూపాయల నిధులతో CC Road అలాగే స్ట్రాం వాటర్ డ్రైన్ అలాగే రూ. 27 లక్షల నిధులతో శశికాంత్ నగర్ లో అలాగే రూ. 13 లక్ష నిధులతో అనుపురంలో రూ. 17.50 లక్షల నిధులతో జానానేసే థీమ్ పార్క్ ఓపెన్ పార్క్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, GHMC DE బాల కృష్ణ AE కీర్తి, మహిపాల్ రెడ్డి, కుమార స్వామి, బేతాళ బాల రాజు, రహీం BRS పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



రామాంతపూర్ గోకుల్ నగర్ లో శ్రీకృష్ణ శోభాయాత్రలో విద్యుత్ షాక్ తో మృతి చెందిన రాజేంద్రరెడ్డి, వికాస్, శ్రీకృష్ణ, శ్రీకాంత్, సురేష్ యాదవ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రామంతపూర్ HPS నుండి యాదవ సంఘం వరకు కొవ్వతుల ర్యాలీలో పాల్గొన్న మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యేలు NVSS ప్రభాకర్, బేతి సుభాస్ రెడ్డి BRS పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**జయభేరి, ఉప్పల్**

## దళితులకు వరంగా రాజీవ్ కళ్యాణ మండపం

- రూ.కోటి 27లక్షలతో సాగుతున్న పనులను పరిశీలించిన రజితపరమేశ్వర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి.



**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ లోని దళితులకు త్వరలోనే రాజీవ్ కళ్యాణ మండపం అందుబాటులోకి రానుంది. హరిజన బస్తీలో రూ.కోటి 27 లక్షలతో రాజీవ్ కళ్యాణ మండపం నిర్మాణం పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి శనివారం మండప నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మండప నిర్మాణాన్ని గతంలో రూ.42 లక్షలతో చేపట్టారు. ఇటివల మరో రూ.85లక్షలతో పనులను చేపట్టగా వేగంగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో డిఈ వేనల్లాగౌడ్, ఏఈ రాజ్ కుమార్, బాకారం లక్ష్మణ్, ఏసూరి యాదగిరి, లింగంపల్లి రామకృష్ణ, ఆకారపు అరుణ్, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, సల్లా ప్రభాకర్ రెడ్డి, గుండె అశోక్, తోకట నరేష్, తోకట నర్సింగ్, సి డి వెంకటేష్, బకారం వెంకటేష్, తోకట రాజు, బకారం అరుణ్, గుడిస్స రాజు, ఒకాస్ నరేందర్, సీదు గుండె సాయి, గుండె పుణేందర్, మండల్ నాగరాజు, బోడిగ మల్లేష్ గౌడ్, బకారం మల్లికార్జున్, తోకట కన్నా గుండె సాయిలు, ప్రేమ్, అఫ్గల్ తదితరులు పాల్గొన్నారు.




దిల్సుఖ్ నగర్ బస్టాండులో హరే కృష్ణ ఫౌండేషన్ తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఐదు రూపాయల భోజనం చేస్తున్న"జయభేరి" సీనియర్ ప్రతినిధి జర్నలిస్టు కదారి శ్రీనివాస్..

**జయభేరి, ఎల్బీనగర్**

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్ బన్నాల

- చిల్కానగర్ డివిజన్ ప్రశాంత్ నగర్ లోని సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల
- సిసి రోడ్డు నిర్మాణ పనులో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



**జయభేరి, ఉప్పల్ :**

చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి అధికారులు మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి ప్రశాంత్ నగర్ కాలనీలో సుమారు 18 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ సమయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు పర్యవేక్షణ ఉండాలని, కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని, కాలనీలో ఉండే ప్రజలకు నిర్మాణ సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని, నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి జాప్యం జరిగిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ కోకొండ, కోకొండ జగన్, చేర్యాల శ్రీనివాస్, మాస శేఖర్, బాల కృష్ణగౌడ్, శ్యామ్, బీరప్ప గడ్డ బాలు, బంటి గౌడ్, ప్రశాంత్ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్ మోహన్, GS కృష్ణ స్వామి, ముత్యం రెడ్డి సుబ్బారెడ్డి, శాస్త్రి, లక్ష్మీ భూమేష్, విజయలక్ష్మి, మొదలగు వారు పాల్గొన్నారు.



# భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బాయ్




- తెలంగాణ ప్రజలను మార్వాడి నేతలు దురుసుగా ప్రవర్తిస్తే సహించేది లేదు
- మార్వాడికి సంబంధించిన పార్టీ కాబట్టే విడాల్సి వచ్చింది
- పల్లెర్ల మైసయ్య, సామాజిక ఉద్యమకారుడు

**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 23 :**

తెలంగాణ రాష్ట్రంలో గో బ్యాక్ మార్వాడి గో బ్యాక్ మార్వాడి కల్చర్ అనే నినాదం ఉధృతం అవుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్తక వ్యాపార సంఘాల నేతలు ఒకరోజు బందుకు పిలుపునివ్వగా గుజరాతీలు తెలంగాణ ప్రజలపై విరుచుకుపడిన తీరు మార్వాడీలు మాట్లాడిన పద్ధతి బాగాలేదని భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లెర్ల మైసయ్య... తన పార్టీ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్ష పదవికి రాజీనామాను సమర్పించారు. ఈ సందర్భంగా జయభేరి పత్రికతో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో వర్తక వ్యాపారులందరూ నష్టపోయి రోడ్డును పడుతున్న నేపథ్యంలో మార్వాడి నేతలు తెలంగాణ ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన మాటలు నన్ను బాగా కలిసి వేసాయి మార్వాడి అధ్యక్షుడిగా ఉన్న ఈ పార్టీని నేను విడిపోవాల్సిందిగా నా శ్రేయోభిలాషులు సన్నిహితులు నా అభిమానులు కోరిన విధంగా నేను మార్వాడికి సంబంధించిన భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీని వీడాల్సి వచ్చిందని అభిప్రాయపడ్డాడు. ఈ సందర్భంగా ఆ పార్టీ ముఖ్య నేతలకు కార్యవర్గ నిర్వహణ సభ్యులకు సవినయంగా వీడ్కోలు పలికారు. ఇకపై తెలంగాణ రాష్ట్రంలో మార్వాడీల పెత్తనం సహించేది లేదని కచ్చితంగా బతకనికి వచ్చిన వాళ్ళు బతకాలే అంతేకానీ తెలంగాణ ప్రజలపై పెత్తనం చూపిస్తామంటే ఊరుకునేది లేదని దాటుగా హెచ్చరించారు.

# ఘనంగా కొవ్వొత్తుల ర్యాలీ


**జయభేరి, ఉప్పల్ :**



రామాంతపూర్ గోకుల్ నగర్‌లో జరిగిన శ్రీకృష్ణ శోభాయాత్ర సందర్భంగా దురదృష్టవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోయిన రాజేంద్రరెడ్డి, వికాస్, శ్రీకృష్ణ, శ్రీకాంత్, సురేష్ యాదవ్ మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ.. ఈ సందర్భంగా వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రామంతపూర్ HPS నుండి యాదవ సంఘం వరకు కొవ్వొత్తుల ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యేలు NVSS ప్రభాకర్, బేతి సుభాస్ రెడ్డి, BRS పార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా MLA మాట్లాడుతూ, దుర్ఘటనలో మరణించిన యువకుల కుటుంబాలకు ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం అందించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ శాఖ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# నిండు కుండలా జూరాల ప్రాజెక్ట్

**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 23 :**



గువ రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రలలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణానది ఉగ్రరూపం దాల్చింది. నదికి వరద పోటెత్తడంతో జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు భారీగా నీరు వచ్చి చేరుతోంది. దీంతో అప్రమత్తమైన అధికారులు ప్రాజెక్టుకు ఉన్న 37 గేట్లను ఎత్తివేసి, వచ్చిన నీటిని వచ్చినట్లే దిగువకు విడుదల చేస్తున్నారు.ప్రస్తుతం జూరాల ప్రాజెక్టులోకి 3,77,000 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా, అధికారులు దాదాపు అంతే స్థాయిలో అంటే 3,69,874 క్యూసెక్కుల నీటిని 37 గేట్లు, విద్యుత్ కేంద్రం నుంచి కాలువల ద్వారా కిందకు వదులుతున్నారు. ఈ సీజన్‌లో జూరాల గేట్లు ఎత్తడం ఇది పదోసారికి పైగా కావడం గమనార్హం.జూరాల నుంచి విడుదలైన వరద నీరు శ్రీశైలం జలాశయానికి పోటెత్తుతోంది. దీంతో శ్రీశైలం డ్యామ్ అధికారులు కూడా 8 క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. కృష్ణానది పరవళ్లు తొక్కుతుండటంతో, ఈ జలదృశ్యాన్ని వీక్షించేందుకు పర్యాటకులు శ్రీశైలానికి పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్, పులిచింతల మీదుగా ప్రకాశం బ్యారేజీ వరకు కృష్ణా నదిపై ఉన్న అన్ని ప్రధాన ప్రాజెక్టుల గేట్లను అధికారులు ఎత్తి ఉంచారు. వరద ఉద్ధృతిని నియంత్రించేందుకు ఎక్కడికక్కడ నీటిని దిగువకు వదులుతున్నారు. ఫలితంగా, ప్రకాశం బ్యారేజీ నుంచి సుమారు 3 లక్షల క్యూసెక్కులకు పైగా వరద నీరు నేరుగా సముద్రంలో కలిసిపోతోంది.



## జోహార్ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి నివాళులు

**జయభేరి, మేడిపల్లి :**

మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరానగర్ కాలనీ చౌరస్తాలో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ అగ్రనేత కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారికి మృతి పట్ల సిపిఐ నేతలు నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారి మరణం సిపిఐ పార్టీ నాయకులకు తీరని లోటు అని కామ్రేడ్ సుధాకర్ రెడ్డి గారు సమాజంలో పేదలు, కార్మికులు, రైతులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల కోసం గట్టిగా పోరాడినవారు. విద్యుత్ చార్జీలు పెంపు, రైతు సంక్షోభం, కార్మిక హక్కులు, వ్యక్తుల ఆర్థిక, సామాజిక హక్కుల రక్షణకు ఆయన అఖండ పోరాటం సాగించారు. ముఖ్యంగా, 21 ఏళ్లకు ఓటు హక్కు ఉండేది దేశంలో రెండు దశాబ్దాల పాటు ఆయన 18 ఏళ్లకు ఓటు హక్కు కల్పించే ఉద్యమంలో కీలకంగా నిలిచి యువజన రాజకీయ హక్కులకు గట్టిగా నిలిచారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. మండల సహాయ కార్యదర్శిలు సిహెచ్ మాధవి, జి నాగరాజు, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు బాపిరాజు, బీసీ సంఘం జిల్లా నాయకులు కె. ప్రమీల, బి కే ఎం యు మండల అధ్యక్ష కార్యదర్శులు కె.మహాలక్ష్మి ,బి.ఐలయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్, మండల కౌన్సిల్ సభ్యులు నర్సమ్మ, ఇస్తారి, సోమరాజు, పి ఆండాలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.

- కుటుంబాన్ని పరామర్శిస్తున్న మేకల కనకయ్య ముదిరాజ్



**జయభేరి, మార్కుక్ ఆగస్ట్ 23 :**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన ధనమైన బుధమ్మ శుక్రవారం సాయంత్రం అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మర్కుక్ మండల్ బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్ అదివారం రోజు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారితోపాటు ఉప్పరి యాదగిరి చిన్నబోయిని మల్లేష్ చెక్కల కరుణాకర్ మహేష్ ఎల్లం నర్సింలు తదితరులు ఉన్నారు.

## నూతన కమిషనర్ ను కలిసి బిఆర్ఎస్ నాయకులు



**జయభేరి, మెదక్ :**

గుండ్లపోచంపల్లి మున్సిపల్ నూతన కమిషనర్ వెంకట గోపాల్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గుండ్లపోచంపల్లి బిఆర్ఎస్ నేతలు కమిషనర్ వెంకట గోపాల్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు అమరం హేమంత్ రెడ్డి, అమరం జైపాల్ రెడ్డి, భేరి బాలరాజు, చింత పెంటయ్య, నాయకులు జనార్దన్ రెడ్డి, సురేందర్ గౌడ్, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల తీవ్ర విచారం

- మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్




**జయభేరి, దేవరకొండ :**

సురవరం సుధాకర్ రెడ్డి మరణం తెలంగాణ రాజకీయాలకు, కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సురవరం సుధాకర్ రెడ్డి తన జీవితాన్ని ప్రజల కోసం, పేదల అభ్యున్నతి కోసం అంకితం చేశారు.నల్లగొండ పార్లమెంట్ సభ్యుడిగా ఆయన అందించిన సేవలు అపారమైనవి అని ఆయన గుర్తు చేశారు.2004 నుంచి 2009 వరకు శాసనసభ్యులు గా తన కలిసి పని చేయడం జరిగింది అని,సహచరుడిగా పనిచేసిన జ్ఞాపకాలను ఇంకా మదిలోనే ఉన్నాయని ఆయన తెలిపారు.విలువలతో కూడిన రాజకీయాలకు ఆయన నిలువుటద్దం. ఆయన పోరాట స్ఫూర్తి, నిబద్ధత అందరికీ స్ఫూర్తిదాయకం అని ఆయన అన్నారు. ఆయన కుటుంబానికి, మిత్రులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను అని ఆయన తెలిపారు.సురవరం సుధాకర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# పకడ్బందీగా నిమజ్జనం ఏర్పాట్లు

- నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ మను చౌదరి

**జయభేరి, మేడ్చల్ :**



వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా నిమజ్జనం ముగిసే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ, భక్తులకు ఏలాంటి అసౌర్యం కలుగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు. శనివారం గణేష్ నిమజ్జనం ఏర్పాట్ల తనిఖీ లో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి లతో కలిసి శామీర్ పేట్ చెరువులో నిమజ్జన ఏర్పాట్లను జిల్లా కలెక్టరు పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడూతూ గతంలో జరిగిన నిమజ్జన కార్యక్రమంలో ఎదురైన సమస్యలను అధిగమిస్తూ ఈసారి ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. చెరువు పరిసరాలలో నీటి మట్టం తక్కువగా ఉన్నందున నీటి మట్టం ఎక్కువగా ఉన్న మధ్య భాగంలో నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలన్నారు. విగ్రహాల వాహానాలు వెళ్లేందుకు రహాదారిని పరిశీలించి, వెంటనేరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అర్ అండ్ బి, పోలీసు, విద్యుతు శాఖల అధికారుల సమన్వయంతో పనులు చేపట్టాలన్నారు. రాత్రిపూట కూడా నిమజ్జనం జరుగుతుంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు అందుకు అవసరమయ్యేలా మసకగా ఉండకుండా వెలుగు ఉండేలా స్తంబాలు, విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. అధిక సంఖ్యలో భక్తులకు సరిపడా మోబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు. గతంలో 3 క్రేన్లు పెట్టడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ తెలుపగా, ఈ సారి 4 క్రేన్లు పెట్టమని కలెక్టర్ ఆదేశించారు. చెరువు దగ్గరికి భక్తులు వెళ్లకుండా బారిగేడింగ్ నిర్మించాలని సూచించారు. క్రేన్ పెట్టడానికి స్పాట్లను ఏర్పాటు చేయాలని, క్రేన్ ల దగ్గర డ్రైవరు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. భక్తులకు త్రాగునీరు, వైద్య సదుపాయం, అంబులెన్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ ఎలాంటి సంఘటనలు తలెత్తకుండా అధికారులందరు ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో తూంకుంట మున్సిపల్ కమీషన్ జ్యోతి, ఆర్ అండ్ బి అధికారి శ్రీనివాస్, ఇరిగేషన్ అధికారి, ట్రాపిక్ ఎసిపి వెంకట్ రెడ్డి, విద్యుత్తు, పోలీస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అంతరిక్ష దినోత్సవంలో ఎంపీ రఘునందన్ రావు

- విద్యార్థులు తయారు చేసిన పరికరాలను పరిశీలిస్తున ఎంపీ.
- ఎంపీ కి వినతి పత్రం అందజేసిన భూ నిర్వాసితులు

**జయభేరి, గజ్వేల్, ఆగస్ట్ 23 :**



రైతులు వేసుకున్న పంటలు పండకుండా కరెంట్ కట్ చేసారని,వెంటనే కరెంట్ పునరుద్ధరణ చేయకపోతే బీజేపీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావ్ ప్రభుత్వనీ హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం అవుసులోనిపల్లిలో గల నవోదయ విద్యాలయంలో స్పేస్ డే నీ పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రఘునందన్ రావు పాల్గొని విద్యార్థులతో ముచ్చటించారు.అంతరిక్ష పరిశోధనల్లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని గూర్చి విద్యార్థులకు రఘునందన్ వివరించారు.అలాగే విద్యార్థులు తయారు చేసిన పరికరాలను ఎంపీ పరిశీలించారు. అనంతరం వర్గల్ లో తాము సాగు చేసుకుంటున్న భూములలో విద్యుత్ కట్ చేసారని రైతులు ఎంపీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గల్ మండల కేంద్రంలో గత ప్రభుత్వం రైతుల నుండి భూమి తీసుకొని టీజీఐఐసి విక్రయించిందని, అప్పుడు రైతులకు ఎకరాకు 10 లక్షలు మాత్రమే ఇచ్చారని అన్నారు. తీసుకున్న భూములలో ఇంకా కంపెనీలు రాకపోవడంతో ఆ రైతులు ఇప్పటికీ సాగు చేసుకుంటున్నారని అన్నారు. యధావిధి ఇప్పుడు కూడా పంటలు నారు వేశాక అన్యాయంగా రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ అర్ధ రాత్రి కరెంట్ కట్ చేసారని అన్నారు. ప్రభుత్వం భూములను ఏ పనికి తీసుకున్నారో ఆ పనికి వాడని యెడల ఆ భూములను తిరిగి అదే రైతులకు ఇవ్వాలన్నారు. 24 గంటల్లో కరెంటును పునరుద్ధరించక పోతే రైతుల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులతో పాటు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఏబీవీపీ పీ.ఏ పెల్లి నూతన నగర కమిటీ ఎన్నిక

**జయభేరి, పీ ఏ పల్లి :**





అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పిఏ పల్లి శాఖ ఆధ్వర్యంలో నూతన నగర కమిటీ మరియు జూనియర్ కళాశాల కమిటీవెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో యలమల గోపీచంద్ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949 జూలై 9న ఢిల్లీ యూనివర్సిటీలో ఒక ప్రొఫెసర్ నలుగురు విద్యార్థులతో ప్రారంభమైన ఆర్గనైజేషన్ ఈరోజు చూసుకున్నట్లయితే 50 లక్షల సభ్యత్వంతో ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంస్థగా నిలిచింది అంటూ విద్యార్థులలో దేశభక్తి నింపుతూ విద్యార్థులను దేశం గురించి ఆలోచించే విధంగా తయారు చేసే ఆర్గనైజేషన్ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ పి.ఏ పల్లి నూతన కమిటీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పలు కళాశాలలో పాఠశాలల్లో ఏబీవీపీ సభ్యత్వం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పీఏ పల్లి నూతన నగర కార్యదర్శిగా రైనబోయిన శివ సాయి, జాయింట్ సెక్రటరీగా సాంబశివ, జీ. మనీ, జె. నందిని వైస్ ప్రెసిడెంట్ గా సిహెచ్. కార్తీక్, బి. అరవింద్, సిహెచ్. సుమత్ నగర గర్ల్స్ ఇంచార్జ్ జే. పూజ నగర హాస్టల్స్ కన్వీనర్ రాజలక్ష్మి నగర స్టూడెంట్ ఫర్ సేవ (SFD) జె. సాత్విక నగర కేల్ కన్వీన ఎం. దివ్య పిఏ పల్లి మోడల్ కళాశాల నూతన కమిటీ అధ్యక్షుడిగా శివ కుమార్ కళాశాల కార్యదర్శిగా బి. ఈశ్వర్ జాయింట్ సెక్రటరీగా స్. నంద కిషోర్ , ఎం. లావణ్య వైస్ ప్రెసిడెంట్ గా పి. అంజి కళాశాల గర్ల్స్ కన్వీనర్ ఎల్. అఖిల కళాశాల కేల్ కన్వీనర్ కె. హరిణి ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో దమ్ముజు అమితేష్ , చేపూరి కార్తీక్, ఐత రాజు కొండల్, రాహుల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై సుప్రీంకు బీఆర్ఎస్ నేతలు

**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 23:**

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక విషయంలో బీఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. నిన్నటి వరకు విచారణకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని, తమ హయాంలో ఎలాంటి అవినీతి జరగలేదని ధీమా వ్యక్తం చేసిన ఆ పార్టీ, ఇప్పుడు ఏకంగా కమిషన్ నివేదికనే రద్దు చేయాలని కోరుతూ న్యాయపోరాటానికి దిగడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ ను విచారించిన న్యాయస్థానం... వారి అభ్యర్థనను తోసిపుచ్చింది. నివేదికపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. దీంతో, సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు కేసీఆర్ సిద్ధమవుతున్నట్లు సమాచారం. గతంలో కాళేశ్వరం విచారణకు తాము సిద్ధమని స్వయంగా కేసీఆర్, హరీశ్ రావు కమిషన్ ఎదుట హాజరై వివరణ కూడా ఇచ్చారు. అయితే, కమిషన్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించిన తర్వాత బీఆర్ఎస్ వైఖరిలో ఒక్కసారిగా మార్పు వచ్చింది. మరోవైపు, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నివేదికను అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి, దానిపై సమగ్రంగా చర్చించాలని భావిస్తోంది. సభలో చర్చించిన అనంతరం, తదుపరి దర్యాప్తును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)కు అప్పగించాలా? లేక సీఐడీకి బదిలీ చేయాలా? అనే దానిపై నిర్ణయం తీసుకోనుంది. ఒకవేళ తదుపరి విచారణకు ఆదేశిస్తే, కేసీఆర్, హరీశ్ రావు విచారణ అధికారుల ముందు హాజరుకావాల్సి ఉంటుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# జన పదం

## డా.దాశరథీ రంగాచార్య

**ఆగస్టు 24 జయంతి సందర్భంగా..**

తెలంగాణకు ఒక విశిష్టమైన చరిత్ర కలిగి ఉన్నది. నాటి నుండి నేటి వరకు ఈ గడ్డపై పోరాడిన వీరులు, కవులు, రచయితలు కళాకారులు ఎంతోమంది ఉన్నారు. నాటి తెలంగాణ పోరాటాన్ని కళ్ళ రా చూసిన సాహితీయోధుడు డా,, దాశరథి రంగాచార్య, తెలంగాణ ప్రజల జీవనాన్ని, అస్తిత్వాన్ని పోరాటాలను తన రచనల ద్వారా తెలియజేశాడు. తెలుగు సాహిత్యంలో దాశరథి రంగాచార్యుల ది విశిష్ట స్థానం. తెలంగాణ పోరాట నేపథ్యాన్ని తన జీవశక్తిగా మలుచుకొని, తెలుగువారి సాంస్కృతిక జీవనాన్ని అద్భుతంగా చిత్రించిన రచయిత సాహితీయోధుడు రంగాచార్యులు.

డాక్టర్. దాశరథి రంగాచార్య, మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరులో జన్మించాడు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయునిగా, గ్రంథాలయ నిర్వహకునిగా, సికింద్రాబాద్ పురపాలక శాఖలో పనిచేశాడు. ఈయన విశిష్టమైన నవలలు రచించి తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన వ్యక్తి రంగాచార్యులు. నాలుగు వేదాలు, పది ఉపనిషత్తులను తెలుగులోకి అనువాదించాడు. రామాయణ,భారత, భాగవతాలను సరళ వచన రూపంలో రాశాడు. తెలంగాణ జనజీవనం, రైతాంగ పోరాటం అంటే అంశాలు నేపథ్యంగా ఈయన రచనలు ఉన్నాయి. తెలుగు నవలలో పాత్రో చిత యాసను మొదటగా ప్రవేశపెట్టాడు. వీరి రచనలు ఇతర భారతీయ భాషల్లోకి అనువదించబడ్డాయి. చలనచిత్రాలుగా కూడా ఉన్నాయి. ఈయన రాసిన 'చిల్లర దేవుళ్ళు' నవలకు రాష్ట్ర సాహిత్య అకాడమీ పురస్కారం కూడా లభించింది. ఈయన రచన శైలి పాఠకుడికి ఆకట్టుకుంటుంది.ఈయనను గద్య దాశరథి కూడా అనేవారు సంస్కృతాంధ్ర భాషల్లో మహా పండితులు. ఈయన జీవిత చరిత్రను "మోదుగుపులు" నవలలో చిత్రించారు." జనపదం" అనే నవలలో సమాజాన్ని మొత్తం మైక్రోస్కోపిక్ గా చూపించిన దాశరథి రంగాచార్య గొప్ప రచయిత.




**దేవులపల్లి రమేశ్**
సిద్దిపేట, నంగునూర్, 99637 01294

# ధర్మస్థల హత్యలు అబద్ధమే...



✍ జయభేరి, బెంగళూరు, ఆగస్టు 23

పుణ్యక్షేత్రం ధర్మస్థలలో సామూహిక అత్యాచారాలు, హత్యలు జరిగాయంటూ సంచలన ఆరోపణలు చేసిన ఫిర్యాదుదారుడిని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అదుపులోకి తీసుకుంది. ఇప్పటివరకూ ఈ కేసులో బాధితుల పక్షాన మాట్లాడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అతడి ఆరోపణలన్నీ కల్పితమని, అవాస్తవమని తేలడంతో ఈ చర్య తీసుకున్నట్టు అధికారులు వెల్లడించారు. గత కొంతకాలంగా, తన ముఖం బయటపడకుండా ముసుగు ధరించి ఒక వ్యక్తి ధర్మస్థలలో ఘోరాలు జరిగాయంటూ ఆరోపణలు గుప్పిస్తున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అతడిని విచారణకు పిలిచింది. గంటల తరబడి సాగిన విచారణలో అతడు చెప్పిన విషయాలకు, వాస్తవాలకు పొంతన లేదని అధికారులు గుర్తించారు.తాను చేసిన ఆరోపణలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు చూపించలేకపోవడంతో పాటు, చెప్పినవన్నీ కట్టుకథలని విచారణలో తేలింది. రెండు దశాబ్దాల కాలంలో ధర్మస్థల వ్యాప్తంగా బహుళ హత్యలు, అత్యాచారాలు మరియు ఖననాలు జరిగాయనే ఆరోపణలను ధర్మస్థల మంజునాథ స్వామి ఆలయ ధర్మాధికారి వీరేంద్ర హెగ్గడే తోసిపుచ్చారు. ఆయన SIT దర్యాప్తును కూడా స్వాగతించారు. చెప్పినట్టుగానే పదహారు ప్రదేశాలకు తీసుకెళ్ళి తవ్వకాలు కూడా జరిపించారు. భీమా తీసుకెళ్ళిన ప్రతీ చోటా ప్రత్యేక దర్యాప్తు బృందం చీఫ్ ప్రణబ్ మొహంతి నేతృత్వంలోని అధికారులు తనిఖీలు చేశారు. అయితే ఒక్క చోట తప్ప మరెక్కడా మృతదేహాలు దొరకలేదు. దాంతో పాటూ ఈ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. భీమా దెబ్బకే సిట్ అధికారులకు తల తిరిగింది. ఇప్పుడు అతనికి తోడు.. ధర్మస్థల అంశం తెరపైకి వచ్చిన తర్వాత తన కుమార్తె మిస్ అయిందంటూ వచ్చిన సుజాత కూడా ఇప్పుడు మాట మార్చింది.సుజాతా భట్ అనే మహిళ ఇటీవల దక్షిణ కన్నడ పోలీసులను ఆశ్రయించారు. 2003లో తన కుమార్తె అనన్య భట్ స్నేహితులతో కలిసి ధర్మస్థలకు వచ్చి కనిపించకుండా పోయిందని ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై పోలీసులు దర్యాప్తు చేపట్టిన తరుణంలోనే, శుక్రవారం(ఆగస్టు 22) ఆమె తాను చెప్పిందంతా కట్టుకథేనని చెప్పింది. ఈ కట్టుకథ చెప్పడానికి గల కారణాన్ని కూడా సుజాత వివరించారు. “అనన్య భట్ పేరుతో తనకు కుమార్తె లేదు. ఆ ఫొటోలు కూడా సృష్టించినవే. ఈ కేసుతో సంబంధం ఉన్న ఇద్దరు ప్రముఖులు తనతో ఈ అబద్ధం చెప్పించారు” అని ఆమె వెల్లడించారు. ధర్మస్థలలో వందల మృతదేహా లను పూడ్చిపెట్టానని గతంలో భీమా అనే పారిశుద్ధ్య కార్మికుడు ఆరోపించాడు. ఇప్పటి వరకూ తానే ప్రత్యక్ష సాక్షి అంటూ వచ్చిన భీమా మాట మార్చారు. తనకు ఒకరు పుర్రె ఇచ్చి సిట్ అధికారులకు ఇవ్వమన్నారని, న్యాయస్థానంలో పిటిషన్ కూడా వారే వేయించారని చెప్పడంతో ఈ కేసు దర్యాప్తు అధికారులకు సవాలుగా మారింది. ఇప్పుడు సుజాతా భట్ యూటర్న్‌తో ఈ వ్యవహారం మరింత ఉత్కంఠ రేపుతోంది.దీంతో, తప్పుడు సమాచారం ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించారన్న కారణంతో అతడిని అదుపులోకి తీసుకున్నట్టు సిట్ అధికారులు తెలిపారు. ఈ అరెస్ట్‌తో ధర్మస్థల కేసు అనూహ్య మలుపు తీసుకుంది.



## వృద్ధులతో అప్యాయంగా మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

✍ జయభేరి, డిండి :

డిండి మండలం దాసరి నెమిలిపూర్ గ్రామంలో వృద్ధులతో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అప్యాయంగా మాట్లాడి వారి యొక్క యోగా క్షేమాలు అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా వృద్ధులు మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని వారు అన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- నేడే ఆరు దశాబ్దాల గెట్ టుగెదర్
- 1970-2025 పూర్వ విద్యార్థుల సమ్మేళనం



✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 1969 నుండి స్థాపించి నేటికీ ఆరు దశాబ్దాల కళాశాల చరిత్రలో కనీ,విని ఎరుగని రీతిలో 19702025 వరకు అన్ని బ్యాచులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహిస్తున్నారు. కళాశాల స్థాపించినాటి నుండి నేటి వరకు ఈ కళాశాలలో చదివి ఎన్నో అత్యున్నతమైన హోదాలలో పనిచేస్తూ నేడు జరిగే పూర్వ విద్యార్థుల సమ్మేలానికి కళాశాలలో చదివిన ప్రతి ఒక్క విద్యార్థి హాజరై విజయవంతం చేయాలని పూర్వ విద్యార్థుల హడక్ కమిటీ తెలిపారు.



# హైడ్రా.. ఒకటి, రెండేళ్లకు పరిమితం కాదు

- సాంకేతిక ఆధారాలతో చెరువులను ఎఫ్ టిఎల్ మార్కు చేస్తున్నాము
- చెరువులతో పాటు నాలాలను నోటిఫై : హైడ్రా కమిషనర్ రంగనాథ్

✍ జయభేరి, హైదరాబాద్ ఆగస్టు 23 :

హైడ్రాపై ప్రజలకు మరింత క్లారిటీ రావాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. వందేళ్ల ప్రణాళికతో హైడ్రా ముందుకు వెళ్తోందని అన్నారు. బషీర్ బాగ్ లో రంగనాథ్ మీడియాతో మాట్లాడారు..ప్రస్తుతం ఆరు చెరువులను అభివృద్ధి చేస్తున్నామని, హైడ్రా.. ఒకటి, రెండేళ్లకు పరిమితం కాదని చెప్పారు. సిఎస్ఆర్ పేరుతో చెరువులను ఆక్రమించుకోవడానికి ప్రయత్నించారని మండిపడ్డారు. సాంకేతిక ఆధారాలతో చెరువులను ఎఫ్ టిఎల్ మార్కు చేస్తున్నామని తెలియజేశారు. చెరువుల వద్ద భూముల ధరలు కోట్లు పలుకుతున్నాయని, చెరువులతో పాటు నాలాలను నోటిఫై చేస్తున్నామని కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు.

# బాల్యం నుండే భావి ఛాంపియన్లను గుర్తించాలి

- పసిప్రాయం నుండే క్రీడా ఆసక్తి కలిగించాలి
- జాతీయ క్రీడా ఉత్సవాలను ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి




✍ జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 23 :

పసిప్రాయం నుండే పిల్లల్లో క్రీడల పట్ల ఆసక్తి కలిగించే విధంగా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖమంత్రి వాటికి శ్రీహరి అన్నారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో శనివారం నుంచి తొమ్మిది రోజులపాటు జరిగే జాతీయ క్రీడ ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,చిన్ననాటి నుండే విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి కలిగించడం వారిని మైదానాల వైపు ప్రోత్సహించడం కుటుంబాలకు మాత్రమే కాకుండా దేశానికి సమాజానికి ఎంతో శ్రేయస్కరమని ఆయన అన్నారు మొక్కై వంగనిది మానై వంగదు అనే సామెత మాదిరిగా పసిప్రాయం నుండే క్రీడల్లో పట్ల శిక్షణ పొందిన విద్యార్థులు క్రీడల్లో విజయాలు సాధించడమే కాకుండా ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దబడతారని ఆయన అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారి సహకారంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో దేశంలో ఏ రాష్ట్రము నిర్వహించనంత ఘనంగా జాతీయ క్రీడ ఉత్సవాలను నిర్వహించబోతున్నామని, జాతీయ క్రీడా దినోత్సవం అని ఒక్క రోజుకే పరిమితం చేయకుండా తొమ్మిది రోజుల పాటు వివిధ వర్గాలను క్రీడల్లో భాగస్వామ్యం చేసే విధంగా అన్ని వయసుల వారికి వర్గాల వారికి వినూత్న కార్యక్రమాలు రూపొందించామని ఆయన అన్నారు. కేవలం హైదరాబాద్ నగరానికే కాకుండా జిల్లా కేంద్రాల్లో వివిధ విద్యాసంస్థల్లో ఈ క్రీడా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి రవీందర్ అనిత పి ఆర్ ఓ కాలేరు సురేష్ స్టేడియం అడ్మినిస్ట్రేటర్ మధు ఫ్యూచర్ ఒలంపియన్ నిర్వాహకులు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతల మయంగా మారిన రోడ్డు రాకపోకలకు అంతరాయం

- చేన్నారెడ్డి గూడ -చెగిరెడ్డి ఘనపూర్ రహదారి
- తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ డిమాండ్

✍ జయభేరి, షాద్ నగర్, ఆగస్టు 23 :




చౌదర్ గూడా మండలం చేన్నారెడ్డి గూడ నుంచి చెగిరెడ్డి ఘనపూర్ వెళ్లే ప్రధాన రహదారి, మరొక చోట జాకారం నుంచి గుంజలపాడు రహదారి వర్ష ప్రభావానికి కుంతలుగా మారింది. గడిచిన పది రోజులుగా ఈ రహదారి గుండా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. బస్సులు ఆగిపోవడంతో విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగులు, రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
ఈ సమస్యపై విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ మాట్లాడుతూ; విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లడంలో ఇబ్బందులు పడుతున్నారు. క్షేత్రస్థాయి అధికారుల ఆదేశాల మేరకు గుంతల కారణంగా బస్సులు నిలిపి వేయబడ్డాయని స్పష్టం చేస్తున్నారు. వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేపట్టకపోతే మా ఉద్యమాన్ని విస్తృత పరుస్తామని హెచ్చరించారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ ప్రతిరోజూ పల్లెలో నుంచి బయటకు వెళ్లడానికి రహదారి లేక మాకు పాదయాత్ర తప్పడం లేదు. అనారోగ్య సమస్యలు వచ్చినా, అత్యవసర సమయంలోనూ ఇక్కడి నుంచి బయటికెళ్లడం కష్టతరమైందని వాపోయారు.ఈ సమస్యపై స్థానిక నేతలు కాంగ్రెస్ పార్టీ స్పందిస్తూ రోడ్డు పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే మరమ్మత్తులు చేపట్టి రవాణా సౌకర్యాలు సజావుగా కొనసాగేలా కృషి చేస్తామని అన్నారు. రోడ్డు మరమ్మత్తులు తక్షణమే చేయకపోతే విద్యార్థులతో గ్రామస్తులతో ఆందోళన వ్యక్తం చేస్తామని ఆకాష్ హెచ్చరించారు.

# రక్త దానం ప్రాణ దానంతో సమానం

- ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- బ్రహ్మకుమారిస్ సమాజ సేవ విభాగం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం
- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ లు బీఆర్ఎస్ నాయకులు

✍ జయభేరి, షాద్ నగర్, ఆగస్టు 23 :




రక్తం అనేది మనిషి ప్రాణాలకు ప్రాణాధారమని కేవలం ఒక మనిషి నుండి మరొకరికి మాత్రమే అందే వరమని,రక్త దానం కంటే గొప్ప దానం మరొకటి లేదన్నారు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి.షాద్ నగర్ పట్టణంలోని విజయనగర్ కాలనీలో విశ్వ బంధుత్వ దినోత్సవ సందర్భంగా బ్రహ్మకుమారిస్ సమాజ సేవ విభాగం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాని ఏర్పాటు చేశారు.ఈ రక్తదాన శిబిరానికి హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ; రక్తదానం చేసి సమాజానికి సేవ చేసే ఆలోచన చేసిన బ్రహ్మకుమారిస్ సమాజ సేవ విభాగా యాజమాన్యం శోభ బాహింజి,లక్ష్మీ బాహింజీ లకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ప్రతి ఒక్కరూ ఇతరులకు సహాయం చేసే సేవ భావంతో ఉండాలని ఒకరికి మరొకరు ఏదో విధంగా సహాయం చేయడం అలవరుకోవాలని అన్నారు.

**రక్త దానం చేయండి ప్రాణాలు కాపాడండి...**

అనే నినాదంతో మరెన్నో కార్యక్రమాలలో అందరూ భాగస్వామ్యం కావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మదన్ మోహన్ రెడ్డి,బెజిగం రమేష్, మాజీ కౌన్సిలర్ నంద కిషోర్, రెటికల్ నందీశ్వర్,మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు రఘుపతి రెడ్డి,నరసింహ రెడ్డి,శ్రీకాంత్ గౌడ్,మాచర్ల మురళి, మంచిరేవుల అశోక్,రమేష్ అగర్వాల్, మాచన్న చంద్రుడు, రామచందర్, చారి,శ్రీపాల్ రెడ్డి, నడికుడ సంతోష్ యాదవ్, కమ్మదానం సందీప్ పాల్గొన్నారు.

# మహిళలకు కుట్టుమిషన్లు అందజేసిన ఎమ్మెల్యే శంకర్


- ప్రజాపాలనలో మహిళలకు పెద్ద పీట.. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

✍ జయభేరి, షాద్ నగర్, ఆగస్టు 23 :



మహిళల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ప్రజాపాలలో మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివిధాల అండగా ఉందన్నారు. షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా తెలంగాణ క్రిస్టియన్ అల్పసంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో క్రిస్టియన్ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే శంకర్. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన అల్పసంఖ్యాక క్రిస్టియన్ మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఆర్థికంగా వెసులుబాటు కనిపించే విధంగా అన్ని కార్యక్రమాలను చేపడుతుందని మహిళలకు వడ్డీ లేని రుణాలు, అదేవిధంగా ఆర్టీసీ బస్సులు మహిళలకు ఉచిత ప్రయాణం, మహిళలకు ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇల్లు వంటి ఎన్నో గొప్ప అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాట్ కోసం సహస్రను చంపేశాడు






✍ జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 23 :

హైదరాబాద్ కూకట్ పల్లిలో బాలికను హత్య చేసిన బాలుడి ఘటనలో పోలీసులు అధికారిక ప్రకటన చేశారు. ప్రచారం జరుగుతున్నట్లుగా డబ్బుల దొంగతనం కోసం ఈ హత్య జరగలేదని.. క్రికెట్ బ్యాట్ కోసమే హత్య జరిగిదని సీపీ అవినాష్ మహంతి తెలిపారు. బాలుడే హత్య చేశాడని అన్ని ఆధారాలు ఉన్నాయని.. దొంగతనం కోసం నెల రోజుల ముందే బాలుడు ప్లాన్ చేసుకున్నట్లుగాతెలిపారు. బాలిక హత్యకు వాడిన కత్తిని కూడా స్వాధీనం చేసుకున్నమని పోలీసులు తెలిపారు. రెండు కుటుంబాలకు పరిచయాలు ఉన్నాయి. ఇరువురి ఇళ్లల్లో ఏవైనా వేడుకలు జరిగితే వచ్చిపోతూంటారు. గత ఏడాది సహస్ర బర్త్ డే వేడుకలకూ ఆ బాలుడు వెళ్లాడు. సహస్ర తమ్ముడితోనూ నిందితుడు స్నేహంగానే ఉంటూ ఇద్దరూ క్రికెట్ ఆడేవారు. సహస్ర తమ్ముడి వద్ద క్రికెట్ బ్యాట్ ఉంది. అది ఇవ్వాలని అడిగినా ఎప్పుడూ ఇవ్వకపోవడంతో దాన్ని గొందతనం చేయాలని అనుకున్నాడు. ఓటీటీలు ఎక్కువగా చూసే అలవాటు ఉన్న బాలుడు.. దొంగతనం చేయడానికి ప్రణాళిక వేసుకున్నాడు. నెల రోజుల పాటు ఇందు కోసం పరిస్థితులు గమనిస్తూ వస్తున్నాడు. ఓటీటీలో క్రైమ్ థ్రిల్లర్ చూసే అలవాటు ఉన్న బాలుడు.. దొంగతనం ఎలా చేయాలో బాలుడు ముందుగానే స్లిప్‌లో రాసుకున్నాడు. చివరిలో మిషన్ డన్ అని కూడా స్లిప్‌లో రాసుకున్నాడు. సహస్ర ఇంట్లో అందరూ పనులకు వెళ్లారని తెలుసుకున్న బ్యాట్ దొంగతనం కోసం సహస్ర ఇంటికి వెళ్లాడు. కిచెన్ లో ఉన్న బ్యాట్ తీసుకుని వెళ్తుంటే సహస్ర గుర్తించి చొక్కా పట్టుకుంది. ఆపై బాలికను తోసేసి కళ్లుమూసి విచక్షణ రహితంగా కత్తితో పొడిచాడని పోలీసులు తెలిపారు. సహస్ర హత్య తరువాత బాలుడు తల్లికి కూడా అనుమానం వచ్చింది. ఆ విషయాన్ని బాలుడ్ని కూడా అడిగింది. అయితే తాను చంపలేదని.. కానీ నువ్వే నన్ను పట్టించేలా ఉన్నావ్ అని తల్లిపై తిరగబడినట్లుగా పోలీసులు చెప్పారు. పోలీసులకు బాలుడుపై ముందే అనుమానం వచ్చిందని.. ప్రాసెస్ ప్రకారం విచారిస్తూ వచ్చే సరికి ఆలస్యం అయింది. వేరే వారు కూడా గోడ వద్ద బాలుడు తచ్చాడుతూ ఉన్న విషయాన్ని చూసి మాకు చెప్పారని పోలీసులు ప్రకటిచరారు. మర్డర్ తరువాత బాలుడు షర్ట్ కు రక్తం మరకలు అంటుకున్నాయని.. దండెం మీద ఆరేసిన షర్టును అడ్డుపెట్టుకొని ఇంట్లోకి వెళ్లి స్నానం చేశాడన్నారు. బాలుడు రెండు నెలల కిందట ఓ స్మార్ట్ ఫోన్ కొన్నాడని.. అతి ఎక్కడి నుంచి వచ్చిందో ఆరా తీస్తున్నామన్నారు. బాలుడి ఇంట్లో కూడా ఫోన్ కొనేందుకు డబ్బులు ఇవ్వలేదని.. దాన్ని బట్టి ఇతర నేరాలు లు ఇంకేమైనా చేశాడా అనే విషయంపై విచారణ చేస్తున్నామని సీపీ మహంతి తెలిపారు. ఓ చిన్న బ్యాట్ కోసం ఏ మాత్రం సంకోచించకుండా బాలిక ప్రాణాలు తీసిన బాలుడి ఉదంతం అందర్నీ షాక్‌కు గురిచేసింది. అయితే ఈ హత్య కేసులో ఆ బాలుడే కాదు.. అతని తల్లిదండ్రుల పాత్ర కూడా ఉందని..వారిపై కూడా కేసులు నమోదుచేయాలని సహస్ర తల్లిదండ్రులు డిమాండ్ చేస్తూ పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేశారు.

**వాడిని వదలద్దు**

తన కూతురిని చంపిన బాలుడ్ని వదలొద్దని సహస్ర తండ్రి కృష్ణ అన్నారు. అన్యాయంగా తన కూతుర్ని పొట్టనపెట్టుకున్నాడని వాపోయారు. పక్కా ప్లాన్ చేసుకుని దొంగతనానికి వచ్చాడని..అడ్డొచ్చిన తన కూతుర్ని చంపేశాడని అన్నారు సహస్ర తండ్రి కృష్ణ. తన కూతుర్ని చంపేసినవాడికి బతికే హక్కు లేదు. హంతకుడు బాలుడు కాదు.. పెద్దవాడే అని చెబుతున్నారాయన. సహస్రను చంపిన వాడికి ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేశారు.అటు సహస్రను చంపిన బాలుడ్ని విడిచిపెట్టొద్దని డిమాండ్ చేశారు పెదనాన్న యాదయ్య. సహస్రలాగే బాలుడ్ని కూడా శిక్షించాలన్నారు. చిన్న వయసులో ఇంత క్రిమినల్ మైండ్ ఉందని.. రేపు బయటకు వస్తే మరో ఘోరం చేయరన్న గ్యారంటీ ఏంటని ప్రశ్నించారు. తమ బిడ్డలతో రోజూ ఆడుకుంటూ.. చివరకు సహస్ర పాలిట యముడిలా మారాడన్నారు యాదయ్య. బాలుడు కేవలం దొంగతనం కోసమే వచ్చాడని, సహస్ర అరిచిందనే చంపేశాడని చెబుతున్నారు.




## సి పి ఎస్ విధానాన్ని రద్దు చేయాలి

**జయభేరి, తుర్కపల్లి, ఆగస్టు 23:**

సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ తుర్కపల్లి మండల శాఖ అధ్యక్షుడు బాశెట్టి విష్ణు అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సి పి ఎస్ రద్దుకై మహాధర్నా పోస్టర్ను ఆవిష్కరించారు। ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటి పెన్షన్ విద్రోహ దినం రోజున ఇందిరాపార్క్ వద్ద జరిగే మహా ధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సంపత్ రెడ్డి, జిల్లా శాఖ అధ్యక్షుడు కుంట్ల అమరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్ ,మండల విద్యాధికారి మాలతి, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేతావత్ రవీందర్ నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మంజుషా రాణి, స్వరూపారాణి, బాలమని ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వామపక్ష ఉద్యమానికి తీరని లోటు




**జయభేరి, తుర్కపల్లి, ఆగస్టు 23:**

సిపిఐ అఖిలభారత మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయం లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొక్కొండ లింగయ్య, తలారి మాతయ్య ఆవుల కలమ్మ, కోట నాగరాజు, భూక్య లక్ష్మి, సిఐటియు నాయకులు గుండెబోయిన బలరాం, కట్కూరి వెంకటేశం, పల్లె వెంకటేశం, ప్రజాసంఘాల నాయకులు హిరాలాల్, బోళ్ళ ప్రహల్లాద, భాస్కర్ పాల్గొన్నారు.

## అంతకంతకు పెరుగుతున్న అప్పులు



**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 24:**

"రోడ్లు వేస్తున్నాం. విమానాశ్రయాలు నిర్మిస్తున్నాం. మెడికల్ కాలేజీలు కడుతున్నాం. అందరికీ తాగునీరు అందిస్తున్నాం. దేశ సౌభాగ్యాన్ని సరికొత్త పుంతలు తొక్కిస్తున్నాం.. గడచిన పది సంవత్సరాలలో దేశ అభివృద్ధిని పరుగులు పెట్టించాం. ప్రపంచ వేదికల మీద మన దేశానికి సమున్నత స్థానాన్ని కల్పించాం" ఇలానే ఉంటున్నాయి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యలు. మనదేశంలోనే కాదు, ప్రపంచ వేదికల మీద ఆయన ఇలానే మాట్లాడుతున్నారు. వాస్తవానికి ఆయన మాటల్లో కొంత నిజం ఉండొచ్చు. కానీ భారతదేశ అప్పులు మాత్రం అంతకంతకు పెరుగుతున్నాయి.. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన నాటు నుంచి ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అప్పు రెండు వందల లక్షల కోట్లకు చేరుకుంది. ఇది దేశస్తుల జాతీయ ఉత్పత్తిలో 56.1 శాతానికి చేరుకుంది. కేంద్రానికి వివిధ రూపాలలో వస్తున్న ఆదాయంలో 37.32% రుణాలకు సంబంధించి చెల్లించాల్సిన వడ్డీలకే సరిపోతుంది. ఇదేదో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు కాదు.. సాక్షాత్తు పార్లమెంట్ సాక్షిగా కేంద్రం వెల్లడించిన వివరాలు.2015 16 లో కేంద్రం అప్పులు 70.88 లక్షల కోట్లు ఉండగా.. గడచిన పది సంవత్సరాలలో అది 18,190 శాతం పెరిగింది. స్థూల జాతీయోత్పత్తిలో రుణాలకు సంబంధించిన నిష్పత్తి 51.5 నుంచి 56.1 శాతానికి చేరుకుంది. దశాబ్ద కాలంలో కేంద్రం 100 లక్షల కోట్లకు మించి అప్పు చెల్లించింది. ఇందులో అసలు 32.61 లక్షల కోట్లు కాగా.. వడ్డీ 85.17 లక్షల కోట్లు కావడం విశేషం. కేంద్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో వడ్డీలకు సంబంధించిన చెల్లింపుల కోసం 2015 16లో 36.96% ఉండగా.. ఇప్పుడు ఏకంగా అది 37.32 శాతానికి పెరిగింది. రాష్ట్రాల వారీగా చూసుకుంటే అప్పులలో తమిళనాడు 9.55 లక్షల కోట్లతో మొదటి స్థానంలో ఉంది. 8.57 లక్షల కోట్లతో ఉత్తర్ ప్రదేశ్ రెండవ స్థానం, మహారాష్ట్ర 8.12 లక్షల కోట్లతో మూడో స్థానంలో ఉన్నాయి.కేంద్రం అప్పులు 200 లక్షల కోట్లకు చేరిన నేపథ్యంలో ప్రతిపక్షాలు ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తోంది. తాము అధికారంలో ఉన్నప్పుడు దేశ ప్రజల ఆదాయానికి లోబడి అప్పులు చేశామని.. ఇప్పుడు కేంద్రం మాత్రం ఇష్టానుసారంగా అప్పులు చేస్తోందని.. అప్పులకు తగ్గట్టుగా అభివృద్ధి మాత్రం కనిపించడం లేదని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. బిజెపి ప్రతిపక్షంలో ఉన్న రాష్ట్రాలలో అప్పుల గురించి మాట్లాడుతోందని.. కేంద్రంలో అధికారంలో ఉన్న నేపథ్యంలో వారు తెచ్చిన అప్పల గురించి మాట్లాడటం లేదని సెటైర్లు విసురుతున్నది.

## పాఠశాలలపట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం

**జయభేరి, హైదరాబాద్:**

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అంబర్పేట లోని ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేసారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల పట్ల నిర్లక్ష్యం చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పాఠశాల పరిస్థితి మెరుగుపడుతుందని ఆశించారు. ప్రభుత్వాలు మారిన ప్రభుత్వ పాఠశాలలు మౌలిక సదుపాయాలు మెరుగుపరడం లేదని అన్నారు. ప్రభుత్వ హాస్టల్లో ఉన్న విద్యార్థులకు సరైన భోజనం అందుబాటులో లేదు. సమస్యల కోసం విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు . ప్రభుత్వ పాఠశాలకు కొత్త భవనాలు నిర్మించామన్నారు. మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ అన్నారు ఉన్న స్కూళ్లకు మరమ్మత్తులు విద్యుత్తు మంచి నీటి సౌకర్యం కల్పించడం లేదు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మిడ్ డే మిల్స్ ప్రాపర్ గా అందించాలని అన్నారు.

# తుర్కపల్లి లో ఘనంగా టీఎల్ఎం మేళ

**జయభేరి, తుర్కపల్లి, ఆగస్టు 23 :**



తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మండలంలోని ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలల టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్ ప్రదర్శించే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాలతి ఆధ్వర్యంలో తహసిల్దార్ దేశనాయక్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి లు రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు అందరూ లో కాస్ట్, నో కాస్ట్ మెటీరియల్ను అనగా ఖర్చు లేని అతి తక్కువ ఖర్చుతో కూడినటువంటి మెటీరియల్ను తయారు చేయడం జరిగిందన్నారు. వారు నిత్యం పాఠశాలల్లో ఈ మెటీరియల్ ఉపయోగిస్తూ విద్యార్థుల్లో నైపుణ్యాలు వెలికి తీసే ప్రయత్నం చేస్తున్నారని ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. అనంతరం స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రాంపల్లి శ్రీనివాస్, మంజూష రాణి, స్వరూపారాణి, బాలమణి ఆధ్వర్యంలో బెస్ట్ టిఎల్ ఎం ను సెలెక్ట్ చేశారు. తెలుగు సబ్జెక్టులో ప్రథమ స్థానం ప్రాథమిక పాఠశాల ఎంజి బండల్, ద్వితీయ స్థానం ప్రాథమిక పాఠశాల కోనాపురం, ఇంగ్లీషులో మొదటి స్థానం ప్రాథమిక పాఠశాల ములకలపల్లి, ద్వితీయ స్థానం ప్రాథమిక పాఠశాల మాదాపురం, గణిత విభాగంలో మొదటి స్థానం ప్రాథమికోన్నత పాఠశాల తిరుమలపురం ,ద్వితీయ స్థానం ప్రాథమిక పాఠశాల రాంపూర్ తండా, పరిసరాల విజ్ఞానంలో మొదటి స్థానం ప్రాథమిక పాఠశాల నాగాయపల్లి, ద్వితీయ స్థానం ప్రాథమిక పాఠశాల తుర్కపల్లిలు నిలిచాయి. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన పాఠశాలలు జిల్లా స్థాయిలో జరిగే టీఎల్ఎం మేలుకు ఎంపిక కాబడతాయని ఎంఈఓ మాలతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన పాఠశాలలకు బహుమతులు అందజేశారు. ఇందులో భాగంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరైె ఉపాధ్యాయులకు గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చిన్న కిష్టయ్య భోజన సదుపాయం కల్పించారు. మెమొంటోలను ఇటికాల మల్లేశం, శాలువలు జక్కుల సుభాషిని సౌజన్యంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల మండల బాధ్యులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్

**జయభేరి, తుర్కపల్లి, ఆగస్టు 23:**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామంలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని ఎంపీడీవో లెంకల గీతారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు నిర్మాణ పనులు జరిగినంతవరకు ఫోటోలు కాప్చర్ పూర్తి చేశారా లబ్ధిదారులకు వాళ్ళ ఎకౌంట్లో డబ్బులు జమ అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ లెవెల్ పూర్తయిన వారికి ప్రతి సోమవారం లక్ష రూపాయలు వారి ఖాతాలో జమవుతాయని తెలిపారు. గ్రామంలో రెండు ఇండ్ల లబ్ధిదారుల పేర్లు తప్పు పడ్డాయని తెలపడంతో వెంటనే కరెక్షన్ చేసి ఇవ్వాలని సంబంధిత అధికారులను కోరారు. లబ్ధిదారులందరూ త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తిచేసుకుని గృహప్రవేశాలు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ నరేష్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ నారాయణరెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంకెన వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, వంగ కరుణాకర్ రెడ్డి, చాడ కరుణాకర్ రెడ్డి ,వట్టిపల్లి కృష్ణ, రత్నాల చంద్రశేఖర్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారు

**జయభేరి, తుర్కపల్లి, ఆగస్టు 23:**



ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని కాంగ్రెస్ మండల మాజీ యూత్ అధ్యక్షుడు బాలు యాదవ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లెబోయిన కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సమావేశ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములకలపల్లి గ్రామపంచాయతీని కనీవిని ఎరగని రీతిలో అన్ని విధాలుగా బీర్ల ఐలయ్య అభివృద్ధి చేశారని, శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు, కీమా తండా, బొజ్జ తండాకు 12 అంగన్వాడీ సెంటర్లు, జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ కు ఐదు లక్షల రూపాయలతో ప్రహరీ గోడ, కీమా తండా, బోజ్జా తండాలో నీటి ఎద్దడి నివారణకు బోరు పాయింట్ మంజూరు చేశారని అన్నారు. గ్రామంలో బీర్ల ఐలయ్య అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ రోడ్ల మీదికి వస్తే నమ్మే ప్రజలు లేరని అన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు కోట బిక్షపతి ,బొడ్డు బాల నరసింహ, బానోతు వీరన్న, తునికి రాజు, గుండెబోయిన రమేష్, జిట్ట రాజు, సిల్వేరు నాగరాజు, సిల్వేరు స్వామి, కసిర బోయిన మల్లేష్, గుండెబోయిన భరత్, వల్లపు వేణుగోపాల్, మల్లెబోయిన దయాకర్ బానోతు చింటూ, రాసాల జీవన్ యాదవ్ పాల్గొన్నారు.

# హాస్టల్ నీటిలో మందు కలిపిన టీచర్

విద్యార్థులు ఆసుపత్రి పాలు

**జయభేరి, భూపాలపల్లి :**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను ఎమ్మెల్యే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సందర్శించారు. అయనకు విద్యార్దులు విస్తుపోయి నిజాలు తెలిపారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు నీటిలో మోనో మందు కలపడంతో కలుషిత నీరు తాగి విద్యార్థులు అస్వస్థకు గురయ్యారని ఎమ్మెల్యేకు తెలిపారు. కొన్ని రోజులుగా తమని నానా రకాలుగా ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురిచేస్తున్నర ఎమ్మెల్యేకు తెలిపారు,.

అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయుల మధ్య తరచూ జరుగుతున్న గొడవలు కారణం. దాంతో ఎమ్మెల్యే సంబంధిత ఉపాధ్యాయులపై శాఖపరమైన చర్యలకు ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ నిన్నటి రోజున ఉదయం నీటిలో సైన్స్ టీచర్ రాజేందర్ మోనో మందు కలపాడని అనంతరం దానిని అనుమానం రాకుండా దుప్పట్లపై చల్లి అనుమానం రాకుండా చేశాడని, దుప్పట్లలో దాచి ఇచ్చిన మందు బాటిల్ మాకు దొరికిందని విద్యార్థులు తెలిపారు. ఈ విషయం ఎవరికైనా తెలిపితే మిమ్మల్ని కొడతా అని హెచ్చరించాడని, ఈ నేపథ్యంలో ఎవరికి అనుమానం రాకుండా అస్వస్థకు గురైన విద్యార్థులతోనే తను కూడా హాస్పటల్లో చేరి చికిత్స పొందుతున్నాడని విద్యార్థులు తెలిపారు.



## యూరియా కోసం పడిగాపులు

**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 23:**

తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఖరీఫ్ ప్రారంభమైన రెండు నెలల తర్వాత వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. ఈ తరుణంలో రైతులకు ఇప్పుడు ఎరువులు అవసరం. ప్రణాళిక ప్రకారం ఎరువులు సిద్ధంగా ఉంచాల్సిన రాష్ట్ర ప్రభుత్వం అందులో విఫలమైందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు కేంద్రం మాత్రం రాష్ట్రానికి అవసరానికి మించి ఎరువులు సరఫరా చేశామంటోంది. మరోవైపు రైతులు ఎరువులు అందక తల్లడిల్లుతున్నారు. అదనుకు వేయకుంటే పంట నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ఎరువుల కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. వనపర్తి, నల్గొండ, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద యూరియా, ఇతర ఎరువుల కోసం రైతులు గంటల తరబడి క్యూ లైన్లలో నిరీక్షిస్తున్న దృశ్యాలు హృదయవిదారకంగా ఉన్నాయి. చెప్పులు, బండరాళ్లు, పాస్ బుక్కులను లైన్లలో ఉంచి, కొందరు రైతులు రాత్రి సమయంలోనూ పడిగాపులు కాస్తున్నారు. వనపర్తి జిల్లా ఆత్మకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) వద్ద రైతులు ఎరువుల కోసం గంటల తరబడి నిరీక్షిస్తూ, కొందరు క్యూ లైన్లలోనే పడుకునే దుస్థితి ఏర్పడింది. నల్గొండ జిల్లా అనుముల మండలం కొత్తపల్లిలో యూరియా కోసం రైతులు బారులు తీరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి సింగిల్ విండో గోదాం వద్ద చెప్పులు, బండరాళ్లను లైన్లలో ఉంచి రైతులు నిరీక్షణలో ఉన్నారు. నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలంలోనూ రైతులు చెప్పులు, పాస్ బుక్కులతో క్యూ కాస్తున్నారు. ఈ దృశ్యాలు రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర కష్టాలను స్పష్టంగా చూపిస్తున్నాయి.ఎరువుల కొరతకు పలు కారణాలు ఉన్నాయి. ముందుగా, ఎరువుల సరఫరా గొలుసులో సమన్వయ లోపం ఒక ప్రధాన సమస్య. వ్యవసాయ శాఖ, సహకార సంఘాలు, ఎరువుల డీలర్ల మధ్య సమర్థవంతమైన సమన్వయం లేకపోవడం వల్ల ఎరువులు సకాలంలో రైతులకు చేరడం లేదు. రెండోది వ్యవసాయ సీజన్ ప్రారంభంలో ఎరువుల డిమాండ్ గణనీయంగా పెరగడం, కానీ సరఫరా ఆ డిమాండ్ను తీర్చలేకపోవడం. మూడోది కొందరు ప్రైవేటు వ్యాపారులు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తూ, కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు. ఈ కారణాలు రైతులను ఆర్థికంగా, మానసికంగా ఇబ్బంది పెడుతున్నాయి. ఎరువుల కొరత రైతుల జీవనోపాధిని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. సకాలంలో ఎరువులు అందకపోవడం వల్ల పంటల దిగుబడి తగ్గే ప్రమాదం ఉంది. ఇది రైతుల ఆదాయాన్ని దెబ్బతీస్తుంది. గంటల తరబడి క్యూ లైన్లలో నిరీక్షించడంతో సమయం, శ్రమ వృథా అవుతున్నాయి. అంతేకాక, కొరత కారణంగా ఎరువులను అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తుంది, ఇది రైతుల పెట్టుబడి భారాన్ని మరింత పెంచుతోంది.తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా, రైతు బంధు వంటి పథకాల ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ పథకాలు పంటల సాగుకు అవసరమైన పెట్టుబడిని అందించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయితే, ఎరువుల సరఫరా వ్యవస్థలోని లోపాలు ఈ పథకాల ప్రభావాన్ని తగ్గిస్తున్నాయి. ఎరువుల కొరత వల్ల రైతులు ఈ నిధులను సమర్థవంతంగా వినియోగించలేకపోతున్నారు. సమర్థవంతమైన నిర్వహణ లేకపోవడం వల్ల ఈ సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయి. వ్యవసాయ శాఖ, సహకార సంఘాలు, ఎరువుల తయారీ సంస్థలు, డీలర్ల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడం ద్వారా సమస్యను పరిష్కరించవచ్చు. వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందే ఎరువులను స్టాక్ చేయడం, సమర్థవంతంగా పంపిణీ చేయాల్సిన అవసరం ఉంది.రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలి. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా రైతులు స్థానిక వనరులను ఉపయోగించుకోవచ్చు. ఇష్టానుసారంగా రసాయన ఎరువులు చల్లడంతో భూసారం దెబ్బతింటోంది. పంటలు విషతుల్యం అవుతున్నాయి. అనేక రోగాలకు దారితీస్తున్నాయి.



## పవన్ కళ్యాణ్ 'ఓజీ'పై భారీ అంచనాలు.. అప్పుడే అడ్వాన్స్ బుకింగ్స్ కూడా మొదలు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో రూపొందిన హిస్టారికల్ వార్ డ్రామా 'హరిహర వీరమల్లు' ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయినప్పటికీ, ఇప్పుడు ఆయన అభిమానులు 'ఓజీ' సినిమాపై భారీ ఆశలు పెట్టుకున్నారు. ఈ సినిమాకు సంబంధించి ఇటీవల కొన్ని పుకార్లు చక్కర్లు కొట్టినా, చిత్ర బృందం వాటికి చెక్ పెట్టింది. 'ఓజీ' సినిమా ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 25న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో అమెరికాలోని ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ప్రత్యంగిరా సినిమాస్ ప్రకటించిన వివరాల ప్రకారం, ఆగస్టు 29 నుండి అక్కడ అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నాయి. ఇక సెప్టెంబర్ 24న ప్రీమియర్ షోలు జరుగనున్నాయి. దీంతో సినిమా విడుదలపై ఎటువంటి జాప్యం లేదని స్పష్టమవుతోంది. అమెరికాలో మాత్రమే కాదు, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోనూ ఈ సినిమాకు భారీ స్థాయిలో బజ్ కనిపిస్తోంది. హరిహర వీరమల్లు ఫలితం ఎలా ఉన్నా, పవన్ కళ్యాణ్‌కి ఉన్న క్రేజ్‌తో పాటు 'ఓజీ' ట్రైలర్లు, పాటలు సినిమాపై అంచనాలను పెంచాయి. సినిమాకు సంగీత దర్శకుడు తమన్ అందించిన ట్యూన్స్ ఇప్పటికే అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా 'నెత్తురుకు మరిగిన హంగ్రీ చీతా' పాటతో మొదలైన హైప్, ఇటీవల విడుదలైన 'ఫైర్ స్ట్రోమ్' పాటతో మరింత పెరిగింది. దర్శకుడు సుజీత్ స్టైలిష్ టేకింగ్, పవన్ పవర్‌ఫుల్ లుక్ సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. గ్యాంగ్‌స్టర్ షేడ్స్ ఉన్న పాత్రలతో పవన్ ఎప్పుడూ హిట్ అందుకుంటున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు 'ఓజీ'లో ఓజస్ అనే పాత్రలో పవన్ మరోసారి యాక్షన్ మోడ్‌లో కనిపించనున్నాడు. ఇప్పటివరకు విడుదలైన ప్రచార చిత్రాలే అభిమానుల్ని ఫుల్ ఎగ్జైట్ చేశాయి. ఈ సినిమాను డివివి ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత డీవీవీ దానయ్య, ఆయన కుమారుడు దాసరి కళ్యాణ్ కలిసి నిర్మిస్తున్నారు. హీరోయిన్‌గా ప్రియాంక మోహన్ నటిస్తుండగా, ప్రకాశ్ రాజ్, శ్రీయా రెడ్డి వంటి కీలక నటులు ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. సెప్టెంబర్ 25న 'ఓజీ' థియేటర్లలోకి రాబోతున్న నేపథ్యంలో, ఫ్యాన్స్ సంబరాలు ఇప్పటి నుంచే మొదలయ్యాయి. రీల్‌లోనే కాదు, రియల్‌లోనూ పవర్ స్టార్ పవర్ చూపించబోతున్నారని అభిమానులు విశ్వాసంతో ఎదురుచూస్తున్నారు.

## డిసెంబర్ నుంచి దేవర 2



'వార్ 2'తో దేశవ్యాప్తంగా సందడి చేసిన ఎన్టీఆర్.. నెక్స్ట్ ఏ సినిమా చేయబోతున్నారు? అనేది అభిమానుల్లో నెలకొని ఉన్న ప్రశ్న. 'దేవర 2' సినిమా ఇక తారక్ చేయరని, త్రివిక్రమ్ సినిమాను ఆయన లైన్‌లో పెడతారని ఓ వార్త సోషల్ మీడియాలో వినిపిస్తున్నది. వాటన్నింటికీ తెర దించుతూ ఎన్టీఆర్ 'దేవర 2' చేసేందుకు సిద్ధం అయ్యారు. డిసెంబర్ నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుంది. ఇప్పటికే దర్శకుడు కొరటాల శివ స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేశారు. మరోవైపు అనిరుథ్ రవిచందర్ మ్యూజిక్ సిట్టింగ్స్ కూడా మొదలయ్యాయి. వచ్చే ఏడాది చివర్లో గానీ, 2027 సంక్రాంతికి గానీ 'దేవర 2'ను విడుదల చేసే అవకాశం ఉంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానున్నది.



## కెరీర్‌లోనే ది బెస్ట్‌గా

యువ హీరో హవీష్ కథానాయకుడిగా నక్కిన త్రినాథరావు దర్శకత్వంలో 'నేను రెడీ' అనే సినిమా రూపొందుతున్నది. కావ్య థాపర్ ఇందులో హీరోయిన్. నిఖిల కోనేరు నిర్మాత. నిర్మాణంలో ఉన్న ఈ సినిమా నుంచి కావ్య థాపర్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ సినిమాలోని తన పాత్ర ఆడియన్స్‌ని ఆకట్టుకుంటుందని, తన కెరీర్‌లోనే ది బెస్ట్‌గా ఈ సినిమా నిలుస్తుందని కావ్య చెబుతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. శ్రీలక్ష్మి, గోపరాజు రమణ, హరి తేజ, మహతి, రూప లక్ష్మి, జయవాణి, మాణిక్‌రెడ్డి, బలగం సత్యనారాయణ, రోహన్ రాయ్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కథ, మాటలు: విక్రాంత్ శ్రీనివాస్, కెమెరా: నిజార్ షఫీ, సంగీతం: మిక్కీ జె.మేయర్, నిర్మాణం: హార్నిక్స్ ఇండియా ఎల్ ఎల్ పి.




## దెబ్బకు కెరీర్ ఖతం..

సినిమా రంగుల ప్రపంచంలో నటిగా ఓ వెలుగు వెలగడం అంత సులభం కాదు. ఎలాంటి బ్యాగ్రౌండ్ సపోర్ట్ లేకుండానే ఇండస్ట్రీలోకి అడుగు పెట్టి ఆ తర్వాత కథానాయికగా మంచి గుర్తింపు తెచ్చుకున్న తారలు.. అనుహ్యంగా ఇండస్ట్రీకి దూరమవుతుంటారు. కెరీర్ పీక్స్ లో ఉండగానే ఓ హీరోయిన్ మాత్రం ఊహించని విధంగా పోలీసులకు దొరికిపోయింది. దీంతో దెబ్బకు కెరీర్ క్లోజ్ అయ్యింది. ఆ తర్వాత తన స్నేహితుడిని రహస్యంగా పెళ్లి చేసుకుంది. వైవాహిక బంధం సైతం ఎక్కువ కాలం సాగలేదు. దీంతో భర్తతో విడాకులు తీసుకుంది. ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలోకి రీఎంట్రీ ఇస్తుంది. ప్రస్తుతం వెబ్ సిరీస్ చేస్తూ ప్రేక్షకులను అలరిస్తుంది. ఆమె మరెవరో కాదండి.. హీరోయిన్ శ్వేతా బసు ప్రసాద్. 2002లో విశాల్ భరద్వాజ్ దర్శకత్వంలో వచ్చిన మక్డీ సినిమాతో బాలనటిగా తెరంగేట్రం చేసింది. 11 ఏళ్ల వయసులోనే ద్విపాత్రాభినయం చేసింది. ఆమె నటనకు ఉత్తమ బాలనటిగా జాతీయ అవార్డ్ అందుకుంది. హిందీలో బాలనటిగా పలు సినిమాల్లో నటించింది. కహానీ ఘర్ ఘర్ కీ సీరియల్ ద్వారా ఒక్కసారిగా ఫేమస్ అయ్యింది. దీంతో బుల్లితెరపై ఆమెకు మంచి గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత కొన్నాళ్లకు వరుణ్ సందేశ్ సరసన కొత్త బంగారు లోకం సినిమాతో కథానాయికగా మారింది. ఫస్ట్ మూవీతోనే సూపర్ స్టార్‌డమ్ సంపాదించుకుంది. కానీ 2014లో ఆమె జీవితం ఒక్కసారిగా మలుపు తిరిగింది. ఆ సమయంలో వ్యభిచారం కేసులో అరెస్ట్ అయ్యింది. ఆ తర్వాత తన తప్పు లేకున్నా తనను ఆ కేసులో ఇరికించారని తెలిపింది. 2018లో తన స్నేహితుడు నిర్మాత రోహిత్ మిట్టల్ అనే వ్యక్తిని పెళ్లి చేసుకుంది. కానీ ఆ వివాహం ఎక్కువకాలం కొనసాగలేదు. 2019లో వీరిద్దరు విడాకులు తీసుకున్నారు. కొన్నాళ్లపాటు సినిమాలకు దూరంగా ఉండిపోయిన శ్వేత ఇప్పుడిప్పుడే వెబ్ సిరీస్ చేస్తూ సినిమాల్లోకి రీఎంట్రీ ఇస్తుంది.

## విశాల్‌తో వన్స్‌మోర్..

### ఊటీ షెడ్యూల్‌లో జాయిన్ అయిన్ అంజలి..!



షాపింగ్ మాల్ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసింది రాజోలు సుందరి అంజలి (Anjali). తెలుగులో టాప్ స్టార్లతో కలిసి నటించి ప్రేక్షకుల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఈ ఏడాది రాంచరణ్‌తో గేమ్ చేంజర్ సినిమాలో మెరిసింది. మరోవైపు విశాల్‌తో కలిసి నటించిన మద గజ రాజా పన్నెండేళ్ల తర్వాత విడుదలైంది. తాజాగా అంజలి కొత్త సినిమాకు సంబంధించిన వార్త ఒకటి ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో హల్ చల్ చేస్తోంది. ఈ భామ విశాల్‌తో మరోసారి కలిసి నటిస్తోంది. ఈ విషయాన్ని ఎక్స్ ద్వారా అందరితో షేర్ చేసింది. నా ప్రియమైన స్నేహితుడు విశాల్ 35లో భాగం కావడం థ్రిల్లింగ్‌గా ఉందని ట్వీట్ చేసింది అంజలి. లీడింగ్ బ్యానర్ సూపర్ గుడ్ ఫిలిమ్స్ కాంపౌండ్ నుంచి వస్తోన్న 99వ ప్రాజెక్టులో విశాల్ హీరోగా నటిస్తున్నాడు. విశాల్ 35వ సినిమాగా వస్తోన్న చిత్రంలో దుషారా విజయన్ హీరోయిన్‌గా నటిస్తోంది. తంబి రామయ్య కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీ జులై గ్రాండ్‌గా లాంచ్ కాగా.. ఆగస్టు 1 నుంచి తొలి షెడ్యూల్ షురూ అయింది.

ఈ మూవీ సెకండ్ షెడ్యూల్ షూటింగ్ ప్రస్తుతం ఊటీలో కొనసాగుతుంది. ఇక విశాల్ తాజా ప్రాజెక్ట్‌ను నాన్‌స్టాప్ షూటింగ్ షెడ్యూల్స్‌తో 45 రోజుల్లో పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారు మేకర్స్. ఈ చిత్రానికి పాపులర్ కంపోజర్ జీవీ ప్రకాశ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. విశాల్, అంజలి కాంబోలో రిపీట్ అవుతున్న ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రెస్పాన్స్ రాబట్టుకుందో చూడాలి.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. **Cell: 9391 544 889. RNI No: TGTEL/25/A0314.** email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com